E69 NEWS
తెలుగు గళం
సామాన్యుల గుండె చప్పుడు జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: TELANGANA సంపుటి : 01 సంచిక : 118 ఆదివారం, ఏప్రిల్ 05, 2026 ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్ పేజీలు: 08 వెల :05/-

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే

**రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి**
**ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు**
**6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన**
**అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్రణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మిగతా2లో...



## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

**● సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు ● కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ**

**తిరువనంతపురం, 04 :** జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న మిగతా2లో...



## గడవు ముగుస్తోంది...

**- ఇరాన్‌కు మరోమారు ట్రంప్ హెచ్చరిక**

**వాషింగ్టన్,ఏప్రిల్ 04 :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు మరోసారి వార్నింగ్ ఇచ్చారు. తమతో ఒప్పందం చేసుకోవడానికి లేదా హర్మూజ్ జలసంధిని తెరవడానికి ఇరాన్‌కు ఇచ్చిన పది రోజుల గడువు దగ్గరపడిందన్నారు. సమయం మించిపోతోందని, మిగతా2లో...

## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

**రేవంత్ ఆదేశాలతోనే దాడికి వ్యూహం:తీవ్రంగా ఖండించిన హరీష్ రావు**



**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహ రిస్తున్న కాంగ్రెస్ నాయకుల మిగతా2లో...

## బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి


**● పట్నం ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్ రెడ్డి ఎన్నిక ● క్యాతన్‌పల్లి ఛైర్‌పర్సన్‌గా గొడిశెల సంధ్యారాణి ఎన్నిక ● రెండుచోట్లా ఎన్నికలకు దూరంగా ఉన్న కాంగ్రెస్**



**హైదరాబాద్, 04 :** రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా భాజపా కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీని కూడా గులాబీ పార్టీ దక్కించుకుంది. మిగతా2లో...

## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

**● బావిలోకి దూసుకెళ్లిన కారు ● ఒకే కుటుంబానికి చెందిన 9మంది మృతి**



**ముంబై,ఏప్రిల్ 04 :** మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న బావిలోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో కారులో ఉన్న 9 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారని మృతుల బంధువులు తెలిపారు. నాసిక్ జిల్లా డిండోరీ తాలూకాలో ఈ ప్రమాదం జరిగింది. శివాజీ నగర్‌లో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళుండగా వారిని మృత్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ జిల్లాలోని డిండోరీ ప్రాంతానికి చెందిన సునీల్ దత్తాత్రేయ దర్గుడే (34).. తన భార్య రేష్మా దర్గుడే (30), కుమార్తె రాఖీ అలియాస్ గుణవతి దర్గుడే, వదిన ఆశా దర్గుడే (32), ఆమె కుమారుడు శ్రేయాస్ దర్గుడే, కుమార్తె శ్రిష్టి దర్గుడేతో కలిసి కారులో శివాజీనగర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన మిగతా2లో...

## రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

**- ఓటేయడానికి వెళ్లే ఉద్యోగులకు ప్రత్యేక సెలవు**



**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** ఐదు రాష్ట్రాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగే ప్రజాస్వామ్య పండుగలో ఓటర్లు చురుగ్గా పాల్గొనేలా ప్రోత్సహించేందుకు.. ఆయా రాష్ట్రాలకు చెందిన వారై ఉండి తెలంగాణలో నివసిస్తున్న ఓటర్ల కోసం ప్రత్యేక సెలవులను ప్రకటించింది. ఈ మేరకు కార్మిక , ఉపాధి శాఖ అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. మిగతా2లో...

## తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

**కాంగ్రెస్ ఎన్నికల ఫండ్ కోసం రాష్ట్ర సంపద తరలింపు**


2లో

## సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

**● బాస్‌ల పేరుతో హానికరమైన మెయిల్స్**
**● అప్రమత్తంగా ఉండాలని సిపి సజ్జన్నార్ హెచ్చరిక**



**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** వ్యాపార సంస్థల అధినేతలు, సీఈఓలు, సీఎఫ్ఓలే లక్ష్యంగా సైబర్ నేరగాళ్లు సరికొత్త వాట్సాప్ మోసాలకు పాల్పడుతున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. సంస్థల అధికారిక ఈమెయిల్స్‌కు హానికరమైన ఫిషింగ్ లింకులు పంపడం ద్వారా కంప్యూ టర్లలోకి మాల్వేర్‌ను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. దీనివల్ల సిస్టమ్స్‌పై నేరగాళ్లు పూర్తిస్థాయి రిమోట్ యాక్సెస్‌ను పొందుతూ అక్రమాలకు తెరలేపుతున్నారని చెప్పారు. ఈ మేరకు వివరాలు వెల్లడిస్తూ ఓ ప్రెస్‌నోట్ రిలీజ్ చేశారు. సిస్టమ్ నియంత్రణలోకి వచ్చిన తర్వాత అందులో యాక్టివ్‌గా ఉన్న వాట్సాప్ వెబ్ సెషన్లను నేరగాళ్లు చాకచక్యంగా వినియోగిస్తు న్నారని సీపీ తెలిపారు. మిగతా2లో...

# బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# బిఆర్ఎస్ ఖాతాలో ఇబ్రహింపట్నం, క్యాతన్‌పల్లి

(మొదటి పేజీ తరువాయి)

ఇక్కడ ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్ పదవిని సీపీఐ అభ్యర్థి సరిత దక్కించుకున్నారు. ఈ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు.

గత కొన్ని రోజులుగా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికపై ఉత్కంఠ వీడింది. ఎట్టకేలకు ఈ మున్సిపాలిటీని భారత్ రాష్ట్ర సమితి కైవసం చేసుకుంది. ఛైర్మన్‌గా బీఆర్ఎస్ అభ్యర్థి టేకుల సుదర్శన్‌రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ ఛైర్‌పర్సన్‌గా బీజేపీ కౌన్సిలర్ ముత్యాల శ్యామలను ఎన్నుకున్నారు. మరోవైపు.. ఈ ఎన్నికలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఎన్నికను వాయిదా వేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ 55 రోజులు క్యాంప్ నిర్వహించిందని కాంగ్రెస్ ఆరోపించింది. ముగ్గురు కౌన్సిలర్లపై కోర్టులో కేసు కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నిక నిర్వహించడం సరైనది కాదని ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయితే కోర్టు ఆదేశాల మేరకు ఎన్నిక నిర్వహించామని ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. దీంతో ఎన్నికల పక్రియ కొనసాగింది. ఈ ఎన్నికలో భారత్ రాష్ట్ర సమితి తరఫున సుదర్శన్ రెడ్డి ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేయగా, కాంగ్రెస్ తరఫున ఆకుల యాదగిరి పేరును ప్రతిపాదించారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలను చేతులు ఎత్తే విధానంలో నిర్వహించారు. ఎట్టకేలకు బీఆర్ఎస్ ఈ మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకుంది. గతంలో అనేక విధ్యాలుగా గొడవలకు కారణంగా మారిన క్యాతనపల్లి మున్సిపాలిటీ పీఠాన్ని అధికారిక కాంగ్రెస్ పార్టీ దక్కించుకోలేకపోయింది. మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ కౌన్సిలర్ గొడిశెల సంధ్యారాణి ఎన్నికయ్యారు. సీపీఐ మద్దతుతో ఆమె మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో విజయం సాధించారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్, సీపీఐ పొత్తు పెట్టుకోగా, 22 వార్డులకుగాను 10 వార్డుల్లో బీఆర్ఎస్, 4 వార్డుల్లో సీపీఐ అభ్యర్థులు గెలుపొందారు. బీఆర్ఎస్-సీపీఐ కూటమికి స్పష్టమైన బలం ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థులు ఏడు స్థానాల్లోనే గెలిచారు. కానీ, మంత్రి వివేక్, కాంగ్రెస్ నేతల అరాచకాల వల్ల గతంలో చైర్మన్, వైస్‌చైర్మన్ ఎన్నిక పక్రియ నిలిచిపోయింది. చివరకు కోర్టు ఆదేశాలతో శనివారం క్యాతనపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికను నిర్వహించారు. తాజాగా నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికకు కాంగ్రెస్ కౌన్సిలర్లు దూరంగా ఉన్నారు. బీఆర్ఎస్, సీపీఐ నుంచి ఎన్నికైన 14 మంది కౌన్సిలర్లు మాత్రం ఎన్నికకు హాజరయ్యారు. ఇక కోరం ఉండటంతో ఎన్నిక పక్రియను సజావుగా కొనసాగించారు. దీంతో గొడిశెల సంధ్యారాణి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. ఇక బీఆర్ఎస్ మద్దతుతో సీపీఐ కౌన్సిలర్ మిట్టపల్లి సరిత వైస్ చైర్మన్‌గా గెలుపొందారు.

# కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు.ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? అని అన్నారు . సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు.

మీ అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తూనే ఉంటాం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటామని వివరించారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీకి డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

# రాష్ట్రేతర ఓటర్లకు ప్రభుత్వం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలు జరుగుతున్న అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు చెందిన ఓటర్లు ఎవరైతే తెలంగాణలో ఉద్యోగ రీత్యా లేదా ఇతర పనుల నిమిత్తం స్థిరపడ్డారో.. వారందరికీ తమ సొంత రాష్ట్రాల్లో ఓటు హక్కు వినియోగించు కోవడానికి ఈ వెసులుబాటు కల్పించింది. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. ఈ సెలవు కేవలం ప్రభుత్వ కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రైవేట్ రంగాలకు కూడా వర్తిస్తుంది. రాష్ట్రంలోని అన్ని రకాల ఫ్యాక్టరీలు, వాణిజ్య సంస్థలు, దుకాణాలు, ఇతర సంస్థలలో పనిచేస్తున్న అర్హులైన కార్మికులకు, ఉద్యోగులకు పోలింగ్ రోజున 'పెయిడ్ హాలిడే' ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఓటు వేయడానికి వెళ్లే ఉద్యోగుల జీతంలో ఎటువంటి కోత విధించకూడదని యాజమాన్యాలకు సూచనలు జారీ అయ్యాయి. అసోం, కేరళ మరియు పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ఓటర్ల కోసం ఏప్రిల్ 9వ తేదీన సెలవు ప్రకటించారు. తమిళనాడు ఓటర్ల కోసం ఏప్రిల్ 23వ తేదీన ప్రత్యేక సెలవు వర్తించనుంది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వివిధ దశల్లో ఎన్నికలు జరుగుతున్నందున, అక్కడి ఓటర్ల కోసం ఏప్రిల్ 23 మరియు ఏప్రిల్ 29 తేదీల్లో సెలవులను కేటాయించారు. ప్రతి ఒక్కరూ తమ ప్రాథమిక హక్కు అయిన ఓటును వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వారు సుదూర ప్రాంతాలకు ప్రయాణించి ఓటు వేయడానికి తగిన సమయం కల్పించడమే ఈ ఉత్తర్వుల ప్రధాన ఉద్దేశం. ఈ నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై కఠిన చర్యలు తీసుకుంటామని కూడా అధికారులు హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను గుర్తించి, ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.

# ప్రయివేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడీ పై సీఎం మౌనం ఎందుకు?

**- ఫీజుల నియంత్రణ బిల్లుపై..**

**ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఎందుకు పెట్టటం లేదు? : కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్,ఏప్రిల్ 04 ల:** కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టేం దుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలను ఆగం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల మీద రాష్ట్ర ప్రభుత్వానికి అంత ప్రేమెందుకని నిలదీశారు. మహిళా బిల్లు కోసం ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశాలు నిర్వహించినప్పుడు లక్షలాది మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు న్యాయం చేసేందుకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ఎందుకు నిర్వహించటం లేదని ప్రశ్నించారు. వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని కోరారు. దీనిపై తెలంగాణ విద్యా కమిషన్ ముసాయిదా బిల్లు సిద్ధం చేసి నెలలు గడుస్తున్నా ఎందుకు కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీపై ముఖ్యమంత్రి ఎందుకు మౌనం వహిస్తున్నారో చెప్పాలని ప్రశ్నించారు.ముసాయిదా




బిల్లు సిద్ధమైన తర్వాత కూడా భారీ ఎత్తున కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులు పెంచాయని గుర్తు చేశారు. సామాన్య ప్రజలు ఫీజులు చెల్లించలేక ఆగమవుతుంటే ప్రభుత్వం మాత్రం ఈ బిల్లును అటకెక్కించిందని మండిపడ్డారు. ఫీజుల దోపిడీ కారణంగా సామాన్య కుటుంబాల జీవితకాలపు పొదుపు మొత్తం హారతి కర్పూరంలా కరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**నేడు సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం**

సింగరేణి సంస్థను కాపాడేందుకు తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో ఆదివారం సేవ్ సింగరేణి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నారు. బంజారా హిల్స్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, వివిద కార్మిక సంఘాల నాయకులు పాల్గొంటారు. సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహణ, సంస్థకు ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలు, అలియాస్ పేర్ల అంశం, కారుణ్య నియమాకాలు, సంస్థ మనుగడ కోసం చేపట్టాల్సిన చర్యలను ఈ సమావేశంలో చర్చించనున్నారు.

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

(మొదటి పేజీ తరువాయి)

బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ది పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. శబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్‌డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు.కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# గడవు ముగుస్తోంది...

(మొదటి పేజీ తరువాయి)

విధ్వంసానికి 48 గంటల సమయమే ఉందన్నారు. అంతా భగవంతుడి దయ! అంటూ ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. మరోవైపు అమెరికాకు చెందిన ఎఫ్-15 యుద్ధవిమానాన్ని ఇరాన్ కూల్చివేసిన విషయం తెలిసిందే. అయితే ఇందుకోసం అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలను ఉపయోగించినట్లు ఇరాన్ వెల్లడించింది.గగనతలంపై పూర్తి నియంత్రణ ఉందని ఇరాన్ సైన్యం పేర్కొంది.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

ఓ ఫంక్షన్‌కు వెళ్లారు. వేసవి సెలవులు కావడంతో.. ఫంక్షన్ అనంతరం రేష్మా దర్గుడే మేరకోడళ్లు మాధురి, శ్రావణి.. అశా దర్గుడే మేన కోడలు సమృద్ధి కూడా వారితో ఇండోర్ గ్రామానికి బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో డిండోరీ తాలూకా కేంద్రంలో అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ బావిలోకి దూసుకెళ్లింది. అది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్స్ సహాయక చర్యలు చేపట్టారు. క్రేన్ సాయంతో కారును బయటికి తీశారు. ఆ కారులో 8 మృతదేహాలు ఉన్నాయి. కారు నుంచి బయటపడిన మరో బాలిక మృతదేహాన్ని గజ ఈతగాళ్లు వెతికి వెలికి తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టానికి పంపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలపౌ ఆరా తీస్తున్నట్లు తెలిపారు. ప్రమాద సమయంలో సునీల్ దత్తాత్రేయ దర్గుడే కారు నడుపుతున్నట్లు తమ ప్రాథమిక దర్యాప్తులో తేలిందని పేర్కొన్నారు. కాగా ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురు పిల్లలు 7 నుంచి 14 ఏళ్ల మధ్య వయసు వారేని తెలిపారు. ఆ ఆరుగురిలో ఒకరు బాలుడు, ఐదుగురు బాలికలు ఉన్నట్లు చెప్పారు.

# తెలంగాణ సంపద కొల్లగొడుతున్న రేవంత్

**వరంగల్,ఏప్రిల్ 04 :** తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని ఈటల రాజేందర్ ఆరోపణలు గుప్పించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం రాష్ట్ర ప్రజల సంపదను తరలిస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారెంటీలు, ఫీజురీయింబర్స్‌మెంట్ సహా పలు అంశాలపై సీఎంకు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ఎన్నికల వేళ ఆరు గ్యారంటీలు-66 హామీల పేరుతో ప్రజలను ఆయన మోసం చేశారని ఎంపీ ఈటల ఆగ్రహించారు. రాష్ట్ర ప్రజానీకం గంపెడు ఆశలతో కాంగ్రెస్‌కు అధికారం కట్టబెడితే.. చట్ట సభల్లో ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వ్యక్తిగత దూషణలతో కాలం వృథా చేశారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజురీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర ఏళ్లలో రూ.600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని ధ్వజమెత్తారు. పేద విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాటం ఆడుతోందని ఆగ్రహించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు ఎలా సాధ్యమవుతుందని ఎన్నికల వేళ అగినప్పుడు.. తాను చేసి చూపిస్తానని రేవంత్ ప్రగల్భాలు పలికారని చెప్పారు. ఇప్పుడు హామీలు అమలు చేయకుండానే చేసినట్లు చెప్పుకుంటున్నారని విమర్శించారు. వేల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులతో కలిసి సీఎం రేవంత్ అమ్ముకుంటున్నారంటూ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు.

# సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు

(మొదటి పేజీ తరువాయి)

సీఈఓ లేదా సీఎఫ్ఓల పేరుతో అకౌంటెంట్లకు తప్పుదారి పట్టించే సందేశాలను పంపిస్తూ నమ్మిస్తున్నారని వెల్లడించారు. తాము అత్యవసర సమావేశంలో ఉన్నామని, ఫోన్ ఎత్తడం వీలుపడదని చెబుతూ కోట్లాది రూపాయలు కాజేస్తున్నారని పేర్కొన్నారు. సోషల్ ఇంజనీరింగ్ వ్యూహాలతో తక్షణమే తమ ఖాతాలకు డబ్బును బదిలీ చేయించుకుంటు న్నారని చెప్పారు. పై అధికారుల నంబర్ల నుంచే సందేశాలు వస్తుండటంతో అకౌంటెంట్లు కూడా నిజమేనని నమ్మి మోసపోతున్నారని అన్నారు. ఇటీవల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఇటువంటి కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ప్రతి కంపెనీ కూడా ఇటువంటి సైబర్ దాడుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాట్సాప్‌లో పై అధికారుల పేరుతో వచ్చే ఆర్థిక అభ్యర్థనలను గుడ్డిగా నమ్మకూడదని పేర్కొన్నారు. వెంటనే అధికారులకు నేరుగా ఫోన్ చేసి ఆ సందేశం నిజమేనా కాదా అని ధృవీకరించుకోవాలని చెప్పారు. ఆఫీసు సిస్టమ్స్‌లో నాణ్యమైన ÷ర్‌వాల్స్, యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లను నిరంతరం అప్‌డేట్ చేసి ఉంచాలని అన్నారు. వాట్సాప్ వెబ్ వాడిన ప్రతిసారి తప్పకుండా లాగౌట్ చేయడం మర్చిపోవద్దని తెలిపారు. సాంకేతిక భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారానే ఇటువంటి దాడులను ఎదుర్కోగలమని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సజ్జనర్ చెప్పారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త వహించాలని వివరించారు.

# కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ మొదలు: కెటిఆర్

**హైదరాబాద్,ఏప్రిల్ 04 :** క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం పీఠాలు బీఆర్ఎస్ కైవసం కావడం హర్షణీయమని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అధికార కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ఆ స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుందన్నారు. అణచివేత, అప్రజాస్వామిక చర్యలకు రాష్ట్రంలో తావులేదని ఈ తీర్పు స్పష్టం చేసింది. కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో కౌంట్‌డౌన్ మొదలైందని ఈ ఫలితాలు చెప్పాయి. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు‘ అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

తెలుగు గళం
ఆదివారం, ఏప్రిల్ 05 2026



# వరంగల్‌లో ఉత్సాహంగా "రన్ ఫర్ జీసస్" శాంతి ర్యాలీ





**తెలుగు గళం న్యూస్ వరంగల్ ఏప్రిల్ 04**

వరంగల్ నగరంలో శాంతి, సౌహార్దానికి నాంది పలుకుతూ "రన్ ఫర్ జీసస్" శాంతి ర్యాలీ ఉత్సాహంగా నిర్వహించారు. "మనదేశం ఒక్కటే -- మనుషులందరూ ఒక్కటే, మానవత్వం వర్ధిల్లాలి" అనే సందేశంతో ఈ ర్యాలీ ఆకట్టుకుంది. ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ఖిలా వరంగల్ మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. డివైన్ గ్రేస్ అసెంబ్లీ చర్చి వ్యవస్థాపకులు దైవజనులు రమేష్ పాల్ ఆర్‌టిఏ జంక్షన్ వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో వరంగల్ నగరంలోని వివిధ చర్చిలకు చెందిన క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఆర్‌టిఏ జంక్షన్ నుంచి హన్మకొండ వరకు శాంతి సందేశాలతో ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా రమేష్ పాల్ మాట్లాడుతూ, సమాజంలో రోజురోజుకీ పెరుగుతున్న హింస, ద్వేష భావాలను తొలగించాలనే లక్ష్యంతో ఈ శాంతి ర్యాలీని నిర్వహిస్తున్నామని తెలిపారు. "భారతదేశం అంటే మట్టికాదు, మనుషులు. మతం కాదు, మానవత్వమే ప్రధానము. మనుషులను ప్రేమిద్దాం, శాంతిని పంచుదాం, ద్వేషాన్ని దూరం చేద్దాం" అని పిలుపునిచ్చారు. "మనమందరం దేవుని బిడ్డలుగా జీవించాలి. గాడ్ బ్లెస్ ఇండియా, గాడ్ బ్లెస్ తెలంగాణ, గాడ్ బ్లెస్ వరంగల్" అని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ శామ్యూల్, మహేందర్ పాల్, సూర్య, శ్రీనివాస్ పాల్, జోసెఫ్, యోహాను, జాషువా, అనిల్, జయ రాజు, జేమ్స్ తదితరులు మరియు అనేక మంది విశ్వాసులు పాల్గొన్నారు.

# బిర్రు ఇస్తారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె డా. రాజేశ్వర్ రెడ్డి-అమ్మ ఫౌండేషన్ టీం

**తెలుగు గళం న్యూస్ జనగామ ఏప్రిల్ 04**



జనగామ మండలం ఎల్లంల గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన బిర్రు బుచ్చయ్య కుటుంబాన్ని అమ్మ ఫౌండేషన్ టీం పరామర్శించింది. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. అదే విధంగా జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి ఫోన్ ద్వారా బుచ్చయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబానికి ఈ విషాద సమయంలో తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సభ్యులు పండుగ నరేష్, మహమూద్ అప్రోచ్, వంగ భీమరాజ్, కొయ్యడా రవి, బింగి నరేష్, చెన్న సురేష్, బిర్రు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు చిరస్మరణీయం - - లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య






**తెలుగు గళం న్యూస్ జఫర్గడ్, ఏప్రిల్ 4**

లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో జఫర్గడ్ లయన్స్ క్లబ్ నిర్వహించిన సేవా కార్యక్రమాలు స్థానిక ప్రజల హృదయాలను కదిలించాయి. డిస్ట్రిక్ట్ 320-ఎఫ్ గవర్నర్ లయన్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య ముఖ్య అతిథిగా హాజరై పలు సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధుల సహకారంతో శాశ్వత ప్రాజెక్ట్‌గా బాడీ ఫ్రీజర్‌ను జఫర్గడ్‌కు అందించారు. అనంతరం మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ చలివేంద్రాన్ని సర్పంచ్ కుల్ల మోహన్ రావు, ఉప సర్పంచ్ కోత్వాల్ కుమార్ సమక్షంలో గ్రామపంచాయతీకి అధికారికంగా అప్పగించారు. లయన్ మెరుగు రాజు సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించబడింది. అలాగే కరక నరసింహారెడ్డి సహకారంతో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం జఫర్గడ్‌లోని వైశ్య భవనంలో జరిగిన సాధారణ సభలో క్లబ్ అధ్యక్షుడు మామీడాల పూర్ణచందర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కొత్త సభ్యుడిగా మొక్కల భాస్కర్ రెడ్డి చేరగా, గవర్నర్ చేతుల మీదుగా ఆయనకు సభ్యత్వ సర్టిఫికేట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ వైస్ గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి, సెకండ్ వైస్ గవర్నర్ హరి కిషన్ రెడ్డి, రీజియన్ చైర్‌పర్సన్లు పొన్నాల సంయుక్త, దుస్స శివశంకర్, ప్రమోద్, జోన్ చైర్‌పర్సన్ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా జఫర్గడ్ గ్రామపంచాయతీ సర్పంచ్‌లను, వాసవి క్లబ్, వనిత క్లబ్ ప్రతినిధులను గవర్నర్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. అలాగే లయన్స్ క్లబ్ ప్రతినిధులను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ యుగంధర్, ట్రెజరర్ మెరుగు బాలరాజు, ఇతర లయన్స్ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని, లయన్స్ క్లబ్ సేవలు చిరస్మరణీయమని డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య పేర్కొన్నారు.

# ఉపాధి హామీ నిధుల్లో వివక్షపై మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం

- బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు గెలిచిన గ్రామాలకు (ఈజిస్) నిధులను నిలిపివేయడాన్ని ఖండిస్తు.
- (ఈజిస్) నిధుల వివక్షతపైన ఎమ్మెల్యే, కలెక్టర్ సమాధానం చెప్పాలి.

**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ / 4**



ఉపాధి హామీ పనుల నిధుల కేటాయింపులో వివక్ష చూపడం అనైతికం అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో భాగంగా నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సర్పంచులు మరియు ప్రజలు కష్టపడి ఉపాధి హామీ పనులు చేస్తున్నారు. ఉపాధి హామీ పథకంలోని లేబర్ కాంపోనెంట్ ద్వారా గ్రామాల అభివృద్ధి కోసం మెటీరియల్ కాంపోనెంట్ పైన వచ్చే అభివృద్ధి నిధులను కేవలం కాంగ్రెస్ పార్టీ సర్పంచ లు గెలిచిన గ్రామాలకు కేటాయించడాన్నీ వివక్షతగా భావిస్తున్నాం. ఉపాధి హామీ పథకంలో పనులలో గ్రామ సర్పంచ్ లు ప్రజలలో మమేకమవుతూ గ్రామ ప్రజలతో కలిసి పనులు చేస్తే బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచులు గెలిచిన చోట వచ్చిన నిధులను పక్క గ్రామాలకు మళ్లించడం ఎంతవరకు న్యాయమో చెప్పాలి. ఉపాధి హామీ పనుల్లో గ్రామాల వారిగా గ్రామస్తులు పడిన కష్టాన్ని స్థానిక ఎమ్మెల్యే డివిజన్ యూనిట్ గా మార్చి గ్రామాల అభివృద్ధికి గండికోడుతూ అధికార పార్టీ,కాంగ్రెస్ సర్పంచులు గెలిచిన వారికే కేటాయించడం ద్వారా ఎమ్మెల్యే చూపుతున్న వివక్షత స్పష్టంగా కనబడుతుంది. గతంలో ఎన్నడు లేని విధంగా నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉపాధి హామీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నది. గ్రామాల అభివృద్ధిని అడ్డుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని అధికార పార్టీ నాయకుల చేతుల్లోకి తీసుకుంటే అధికారులు వంత పాడడం సిగ్గుచేటు. అధికారులు ఈ వివ క్షతకు బాధ్యత వహించాల్సి ఉంటుంది. జిల్లా కలెక్టర్ ( ఈజీఎస్ ) అధికారులు వెంటనే స్పందించి అన్ని గ్రామాలకు సమన్యాయంగా నిధులు కేటాయించి అభివృద్ధికి దోహదపడాలని కోరారు.

# హనుమకొండలో "మన ఫ్రెష్ మిల్క్" డెయిరీ ఔట్‌లెట్ ను ప్రారంభించిన ఎంపీ కడియం కావ్య







**హనుమకొండ, ఏప్రిల్ 04 (తెలుగు గళం న్యూస్)**

హనుమకొండలోని కనకదుర్గ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన "మన ఫ్రెష్ మిల్క్" డెయిరీ ఔట్‌లెట్‌ను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ, స్థానిక ప్రజలకు నాణ్యమైన పాలు మరియు పాల ఉత్పత్తులు అందుబాటులోకి రావడం ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. ఇలాంటి చిన్న వ్యాపారాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంచడమే కాకుండా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ప్రజలకు శుద్ధమైన ఆహార పదార్థాలు అందించడంలో డెయిరీ ఔట్‌లెట్ల పాత్ర కీలకమని, వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. స్థానిక యువత వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి స్వయం ఉపాధి సాధించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ప్రోత్సాహకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీ వాసులు, వ్యాపారవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేగొండలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడి- -ట్రాక్టర్ స్వాధీనం,కేసు నమోదు

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**




జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఘటనను పోలీసులు గుర్తించి ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని,సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని రేగొండ ఎస్సై డి. సుధాకర్ తెలిపారు. వివరాల ప్రకారం,టేకుమట్ల మండలానికి చెందిన కొండ్రా రమేష్ తన ట్రాక్టర్ ద్వారా ఎలాంటి చెల్లుబాటు అయ్యే అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సమయంలో అనుమానాస్పదంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆపి పరిశీలించగా,అవసరమైన అనుమతి పత్రాలు లేకపోవడం వెలుగులోకి వచ్చింది. దీంతో వెంటనే ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని,యజమాని కొండ్రా రమేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ చర్యలు అక్రమ ఇసుక రవాణాపై కట్టడి చేయడానికి భాగమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై డి.సుధాకర్ మాట్లాడుతూ,అక్రమ ఇసుక రవాణా పర్యావరణానికి,ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని తెలిపారు. ఇలాంటి చట్ట విరుద్ధ చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. రేగొండ పరిధిలో ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,తరచూ తనిఖీలు కొనసాగిస్తున్నామని చెప్పారు. అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ,ప్రజలు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ చట్టబద్ధంగా మాత్రమే ఇసుక రవాణా చేయాలని సూచించారు. అదేవిధంగా అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించిన వారికి గోప్యత కల్పిస్తామని కూడా తెలిపారు.

# శివన్నగూడెం--లక్ష్మణపురం రిజర్వాయర్లను వెంటనే పూర్తి చేయాలి

**కాలువల ద్వారా రైతులకు నీరు అందించాలి: పాలడుగు నాగార్జున డిమాండ్**

**తెలుగు గళం న్యూస్ నల్గొండ /మర్రిగూడ ఏప్రిల్ 04**




శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ద్వారా డిండి ఎత్తిపోతల పథకం నుంచి సాగునీరు, తాగునీరు అందించేందుకు నిర్మిస్తున్న లక్ష్మణపురం, శివన్నగూడెం రిజర్వాయర్ల పనులు నత్తనడకన సాగుతున్నాయని, దీనివల్ల రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున విమర్శించారు. శనివారం రోజు సిపిఎం మర్రిగూడ మండల కమిటీ సమావేశం నీలకంఠం రాములు అధ్యక్షతన మండల కార్యాలయంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలడుగు నాగార్జున మాట్లాడుతూ..గత పాలకులు రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టినా, వాటికి నీరు అందించే కాలువలు, నీటి కేటాయింపులు, డీపీఆర్ ఆమోదం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. మునుగోడు ప్రాంతంలో ఫ్లోరైడ్ సమస్య తీవ్రంగా ఉండి, అనేక మంది వికలాంగులుగా మారడమే కాకుండా ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నప్పటికీ, ప్రభుత్వం సమస్య పరిష్కారంలో విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలపై మాట్లాడుతూ..ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేసి ప్రతి గింజను కొనుగోలు చేయాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన బోనస్‌ను వెంటనే చెల్లించాలని కోరారు. గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో కనీస కూలీ రేట్లు అమలు చేయడం లేదని, మండుతున్న ఎండల్లో పని చేస్తున్న కూలీలకు గిట్టుబాటు కావడం లేదని తెలిపారు. వేసవికాలంలో అదనపు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏప్రిల్, మే నెలల్లో గ్రామ గ్రామాన ప్రజా సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో పర్యటనలు చేపడతామని, రోడ్లు మరియు ఇతర మౌలిక సదుపాయాల కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. మునుగోడు ఎమ్మెల్యే ఎన్నికల హామీలకే పరిమితమై, వాటి అమలులో విఫలమయ్యారని విమర్శించారు. ప్రజలతో కలిసి ప్రభుత్వంపై పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మర్రిగూడ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి చంద్రమౌళి, మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు, దామెర లక్ష్మి, పగిళ్ల రామచంద్రం, గడగోటి వెంకటేష్ పాల్గొన్నారు.

# జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్ల బదిలీలు--కలెక్టర్ ఉత్తర్వులు

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పరిపాలనా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి తహసీల్దార్లు మరియు నాయబ్ తహసీల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా పరిపాలనలో సమర్థతను పెంచేందుకు, ఖాళీ పోస్టులను భర్తీ చేయడానికి, కార్యనిర్వహణలో వేగం తీసుకురావడానికి ఈ మార్పులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో మొత్తం పలువురు తహసీల్దార్లు,నాయబ్ తహసీల్దార్లు వివిధ మండలాలకు బదిలీ అయ్యారు. పి. లక్ష్మీరాజయ్యను భూపాలపల్లి మండల తహసీల్దార్‌గా నియమించగా,వై. శ్రీనివాసులను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి డిప్యూట్ చేశారు. ఎన్. హేమను కొత్తపల్లిగోరి మండలానికి,కే. విజయలక్ష్మిని కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయానికి బదిలీ చేశారు. అలాగే ఎం. సత్యనారాయణ స్వామిని మహదేవ్‌పూర్ మండలానికి,వై. రామారావును జిల్లా కలెక్టర్ కార్యాలయానికి నియమించారు. రాపెల్లి రాజేశ్వరరావును పాలిమెల మండల తహసీల్దార్‌గా,ఘూకుంట్ల వసంతరావును చిట్యాల మండలానికి,థడా స్వరూపరాణిని టేకుమట్ల మండలానికి పంపించారు. అదేవిధంగా అడ్లూరి రాజేశ్వరరావును కొత్తపల్లిగోరి మండలానికి,ఎం. అనిల్‌ను చిట్యాల మండలానికి నాయబ్ తహసీల్దార్‌గా,ఇమామ్ బాబా షేక్‌ను మహాముత్తారం మండలానికి,డి. సందీప్‌ను మల్హర్‌రావు మండలానికి బదిలీ చేశారు. బదిలీ అయిన అధికారులు తమకు కేటాయించిన స్థానాల్లో తక్షణమే విధుల్లో చేరాలని,చేరిన వెంటనే సంబంధిత చేరిక నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. విధుల్లో చేరడంలో ఎటువంటి ఆలస్యం చేయకుండా ప్రభుత్వ పనులు నిరంతరంగా కొనసాగేందుకు సహకరించాలని సూచించారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమల్లోకి వస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



**తెలుగు గళం న్యూస్ హనుమకొండ**

హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ హంటర్ రోడ్ పార్టీ కార్యాలయంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు కలిసి ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్,ఇనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ గానిపాక విజయ్ కుమార్, రెండోవ డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ తదితరులు శాలువాలు, పూల బొకేలు అందించి ఆరూరి రమేష్‌ను సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల సేవలో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా ఆరూరి రమేష్ గుర్తింపు పొందారని కొనియాడారు.ఆయన ఆరోగ్యం,ఆయురారోగ్యాలతో మరింతకాలం ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బిక్షపతి, ప్రశాంత్, మోహన్ నాయక్, అజ్మీరా వెంకటేష్ నాయక్, కళ్యాణ్, రమేష్, శివ, రాజు, మొగిలి, మురళి, రాజేందర్ తదితరులు పాల్గొని మాజీ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమ నిర్మాణాలు తొలగించాలి... ఎన్‌సిఏ డిమాండ్









**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 4**

అంబర్‌పేట నియోజకవర్గంలోని నల్లకుంట డివిజన్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్‌ను ఎన్‌సిఏ ప్రతినిధి బృందం శనివారం కలిసి వినతిపత్రం సమర్పించింది.ఈ సందర్భంగా అధికారులు అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎన్‌సిఏ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిఏ ప్రధాన కార్యదర్శి మోహన్ నాయుడు, కోశాధికారి శ్రీనివాస్ రావు, సభ్యులు రితేష్, సత్యనారాయణ, వీరయ్య, శివకుమార్, కిరణ్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం**

ఎన్‌సిఏ తెలిపిన వివరాల ప్రకారం, నల్లకుంటలోని పాత రామాలయం ఎదురుగా ఉన్న ఇల్లు నం. 2-1-260లో 108 గజాల స్థలంలో జి+2 అనుమతి తీసుకుని, నిబంధనలను ఉల్లంఘిస్తూ జి+4 భవనం నిర్మించారు. చుట్టుపక్కల ఇళ్లకు కనీస ఖాళీ స్థలం వదలకుండా నిర్మాణం చేపట్టడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.అదేవిధంగా, భవనంలో పార్కింగ్‌కు అవసరమైన స్థలం లేకుండా 8 పోర్షన్లు నిర్మించి అద్దెకు ఇచ్చినట్లు తెలిపారు. దీంతో చిన్న వీధిలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని, కాలనీలో పార్కింగ్ సమస్యలు తీవ్రంగా మారాయని వాపోయారు.

**జిహెచ్ఎంసి చర్యలు ఫలించలేదు**

సుమారు 8 నెలల క్రితం జిహెచ్ఎంసి అధికారులు వచ్చి అనుమతులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించి, నిబంధనలకు విరుద్ధమని బ్యానర్ కూడా ఏర్పాటు చేసినప్పటికీ నిర్మాణ పనులు ఆగలేదని ఎన్‌సిఏ ఆరోపించింది. మూడు నెలల పాటు నిరవధికంగా పనులు కొనసాగాయని తెలిపింది.సెల్ టవర్ల నిర్మాణంపై ఆందోళన

ఇటీవల ఎలాంటి అనుమతులు లేకుండా భవనం పైభాగంలో సుమారు 9 మీటర్ల ఎత్తులో మూడు సెల్ టవర్ల నిర్మాణం చేపట్టడం పట్ల స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

**తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**

అక్రమ నిర్మాణాన్ని పూర్తిగా తొలగించి, కాలనీలో పార్కింగ్ సమస్యలు, భద్రతా సమస్యలు మరియు ఆరోగ్య సమస్యలు రాకుండా చూడాలని ఎన్‌సిఏ అధికారులను కోరింది.

## జనతా ట్రస్ట్ మిత్ర బృందం నర్సంపేట గ్రంథాలయానికి

**- టేబుల్స్ చైర్ వాటర్ డిస్పెన్సర్ లను అందించారు**





**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ / 4**

వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో గల ప్రభుత్వ గ్రంథాలయంలో నిరుపేద కుటుంబాలకి చెందిన విద్యార్థిని విద్యార్థులు ఉద్యోగ పరీక్షలకు చదువుకోవడానికి కనీస వసతులు లేకపోవడంతో వారు జనతా ట్రస్ట్ సభ్యులకు తెలియజేయగా,ట్రస్ట్ సభ్యులు గ్రంథాలయాన్ని సందర్శించి ,వారి కోరిక మేరకు వారికి అవసరమైన సదుపాయాలను టేబుల్స్ ,ఛైర్స్ మరియు వాటర్ డిస్పెన్సర్ లను అందించిన జనతా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మరియు ట్రస్ట్ సభ్యులు దొడ్డ రవీందర్ నకిరెడ్డి మహేందర్ ఐనవోలు శివరాం అందించటం జరిగినది.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఎలాంటి సదుపాయాలు కావాలన్నా జనతా ట్రస్ట్ తప్పకుండా ఆ విద్యార్థులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గూడూరు సందీప్,దుంకదువ్వ రంజిత్,తనుగుల అంబేద్కర్,అచ్చ దయాకర్,కొంకిస విఘ్నేష్,ఠాకూర్ విజయ్ సింగ్,కాసుల నాగేంద్ర బాబు,రవీంద్ర చారి,బానోత్ రాజేందర్,సామల ప్రవీణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కుల రహితమే సమాజ హితం

**కుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: టి సాగర్**

**తెలుగు గళం న్యూస్ హైదరాబాద్, ఏప్రిల్ 4**

స్వాతంత్ర్యం వచ్చిన 78 ఏళ్ల తర్వాత కూడా సమాజంలో కులమత వైషమ్యాలు కొనసాగడం విచారకరమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ అన్నారు. సాటి మనిషిని సమానంగా చూడాలనే భావన ప్రతి ఒక్కరిలో పెంపొందాల్సిన అవసరం ఉందని సూచించారు.శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని షోయబ్ హాలులో కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాల సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు అధ్యక్షత వహించారు.ఏప్రిల్ నెలను మహనీయుల మాసంగా పాటిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కుల రహిత సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించాలని టి సాగర్ పిలుపునిచ్చారు. కుల వివక్ష, అంటరానితనం నిర్మూలన కోసం సమాజంలో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో కులాల వారీగా పండుగలు, ఉత్సవాలు నిర్వహించడం ద్వారా కుల భావజాలం మరింత బలపడుతోందని విమర్శించారు.ప్రపంచ దేశాలు ఆధునిక జీవన విధానాలను అవలంబిస్తున్నప్పటికీ, మన దేశంలో మాత్రం ఇప్పటికీ కులం, మతం పేరుతో మనుషులను తక్కువగా చూసే పరిస్థితులు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కుల రహిత సమాజం ద్వారానే దేశం అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు.దళితులపై జరుగుతున్న దౌర్జన్యాలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. మత మార్పిడి చేసిన దళితులకు ఎస్సీ హోదా ఉండదని వచ్చిన సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.ఈ తీర్పును పునఃసమీక్షించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.






కుల వివక్ష నిర్మూలన కోసం జానపద కళాకారులు, కవులు, మేధావులు ముందుకు రావాలని, ప్రభుత్వం కూడా విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ, ఏప్రిల్ 26న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి కుల రహిత సమానత్వ సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివిధ సంఘాలు, మేధావులు, కళాకారుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు.సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంకా కుల దురహంకార హత్యలు, దళితులపై దాడులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.కులాన్ని ఓటు బ్యాంకుగా వినియోగిస్తున్న రాజకీయాలను విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ తదితర సంస్థల నాయకులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక వాయిదా..బీఆర్ఎస్, బీజేపీ కౌన్సిలర్ల ఆందోళన



**ఖానాపూర్ :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ () మున్సిపల్ చైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా () పడింది. శనివారం జరిగిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సంద్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు(వాగ్వాదాంతో సమావేశం గందరగోళంగా మారడంతో అధికారులు చైర్మన్ ఎన్నికను వాయిదా వేశారు.ఎన్నిక సందర్భంగా సమావేశంలో అధికారులు ఆల్ఫాబెటిక్ ఆర్డర్ ప్రకారం అంకం మౌనిక అనే బీజేపీ కౌన్సిలర్ పేరు పిలవగా, ఆమెకు మద్దతుగా ఏడుగురు కౌన్సిలర్లు చేతులెత్తారు. దీంతో మొదట కాంగ్రెస్ అభ్యర్థి చిన్నం సత్యం పేరు పిలవాలని పోడియం వద్ద ఉన్న అధికారుల మీదకి ఎమ్మెల్యే దూసుకెళ్లి, వారితో వాగ్వాదానికి దిగడంతో అధికారులు ఎన్నికను వాయిదా వేశారు.దీంతో సమావేశంలో ఉన్న బీఆర్ఎస్, బీజేపీ కౌన్సిలర్లు ఆందోళనకు దిగి అధికారుల తీరును నిరసిస్తూ కార్యాలయంలోనే బైఠాయించి నినాదాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యే, అధికారుల తీరు దారుణంగా ఉందని అన్నారు.మున్సిపల్ కార్యాలయంలో నిరసన తెలుపుతున్న 8 వార్డ్ కౌన్సిలర్ బొప్పారపు సత్యవతి సొమ్మసిల్లి పడిపోయారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం వేగవంతం చేయాలి--రాష్ట్ర ఎన్నికల అధికారి



**Health Week- Themes**

| S. No | Day & Date | Theme | Objective |
|---|---|---|---|
| 1 | Day-1, 6.4.2026 | Food Safety Focus Day | To strengthen food safety compliance, prevent food borne illnesses and promote safe nutrition practices |
| 2 | Day-2, 7.4.2026 | World Health Day | To reaffirm Telangana's commitment to quality and equitable healthcare. |
| 3 | Day-3 8.4.2026 | Safe Mother Day | To reduce preventable maternal & neonatal mortality through early identification and timely referral. |
| 4 | Day-4, 9.4.2026 | AIDS Awareness & Prevention campaign day | To strengthen HIV awareness, early testing, stigma reduction and prevention strategies. |
| 5 | Day-5 10.4.2026 | Homeopathy & AYUSH Day | To promote preventive healthcare through Yoga & AYUSH integration. |
| 6 | Day -6 11.4.2026 | Drugs Control and Regulatory Strengthening Day | To ensure quality, availability and regulatory compliance of medicines. |

**Day - wise District Action Plan**

| Date | Theme | Sub-Themes/Activities | Venues | Responsible officer |
|---|---|---|---|---|
| 06.04.2026 | Food Safety Focus Day | Registration Melas; Eat Right Campaign; Nutrition Counseling; IEC | PHCs & District level | DO-Food Safety/PO-NCD & FSO |
| 07.04.2026 | World Health Day | Awards; Public Health Pledge; Awareness | District level& GGH, CHC, PHCs &Sub centre's | Dy.DMHO & PO-AAM |
| 08.04.2026 | AIDS Awareness Day | IEC Campaign, Screening Camps; Targeted Testing | District level& CHC, PHCs & Sub centre's | PO-CD's |
| 09.04.2026 | Safe Mother Day | PNC Visits; Maternal Camps; Home Visits; Counseling | District level& GGH, CHC, PHCs &Sub centre's | PO-MHN |
| 10.04.2026 | AYUSH Day | Yoga Camps; AYUSH Medical Camps; Awareness | District level, PHC & Sub centre's | District AYUSH In-charge |
| 11.04.2026 | Drugs Control Day | Drug Awareness; QR Verification; ADR Reporting | District Level & PHC level | PO-NCD & Drug Inspector |

**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**

ఓటరు జాబితాల సవరణలో భాగంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు.శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్, బీఎల్వోలు (బూత్ లెవెల్ వాలంటీర్ అధికారులు), బూత్ ఏజెంట్ల నియామకం వంటి అంశాలపై సమీక్ష జరిపారు.ఐడీఓసి కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్





కార్యక్రమం ఇప్పటికే 66.38 శాతం పూర్తయిందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాలను సమగ్రంగా పునఃసమీక్షించి,అర్హత కలిగిన ప్రతి పౌరుడిని ఓటరు జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.అలాగే డూప్లికేట్,అనర్హ పేర్ల తొలగింపునకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు.ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీలు చురుకుగా పాల్గొని తమ బూత్ ఏజెంట్లను నియమించాలని సూచించారు. ఫారం-6, 7, 8లను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ ప్రక్రియలో బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ వెళ్లి వివరాలను సేకరిస్తారని వెల్లడించారు.ప్రజలు తమ ఓటరు వివరాల్లో మార్పులు చేయాలన్నా,కొత్తగా నమోదు కావాలన్నా సంబంధిత దరఖాస్తు ఫారమ్‌ల ద్వారా సమర్పించాలని కలెక్టర్ కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాస్,ఎన్నికల విభాగం డిటి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య వారోత్సవాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంపు--కలెక్టర్ రాహుల్ శర్మ





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి**
ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నిర్వహించనున్న ఆరోగ్య వారోత్సవాల ద్వారా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం ఐడీఓసి కార్యాలయంలో హెల్త్ వీక్ కార్యక్రమంపై వైద్య,విద్యా,సంక్షేమ, ఫుడ్ సేఫ్టీ,పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వారం రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమాలపై అధికారులకు దిశానిర్దేశం చేస్తూ,గ్రామ స్థాయి నుంచి పట్టణాల వరకు విస్తృతంగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ ఈ ఆరోగ్య వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.వైద్య శాఖతో పాటు విద్య, సంక్షేమ,పంచాయ తీరాజ్ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.మండల,గ్రామ స్థాయిలో కూడా ఈ కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ నెల 6వ తేదీన 'ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే'తో కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఆ రోజు ఉదయం 6.30 గంటలకు 'ఈట్ రైట్ వాక్' నిర్వహించనున్నట్లు తెలిపారు.వైద్యులు, నర్సింగ్ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆరోగ్య వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మధుసూదన్,డీఈఓ రాజేందర్,బీసీ సంక్షేమ అధికారి ఇందిర, మైనార్టీ సంక్షేమ అధికారి డా. కుమారస్వామి,డీపీఓ శ్రీలత, మహిళా సంక్షేమ అధికారి మల్లేశ్వరి,వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.వెంకటేశ్వరరావు,ప్రధాన ఆసుపత్రి ఉప పర్యవేక్షకులు డా.వెంకటరత్నం,ఆహార తనిఖీ అధికారి వరుణ్ రెడ్డి,ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా బెజ్జంకి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు--రాష్ట్ర ప్రజల సుభిక్షం కోసం ప్రత్యేక పూజలు



**తెలుగు గళం న్యూస్ సిద్దిపేట హుస్నాబాద్ కోహెడ**
సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం బెజ్జంకి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు శనివారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,లక్ష్మీనరసింహ స్వామి శాంత స్వరూపుడిగా భక్తులకు దర్శనమిస్తూ వారి కోరికలను తీర్చే దైవంగా ప్రసిద్ధి చెందారని పేర్కొన్నారు. సుమారు వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని చోళరాజులు నిర్మించారని, రాతి స్తంభం నుండి స్వామి ఉద్భవించారని స్థలపురాణం చెబుతుందని తెలిపారు.ఆలయంలోని శిల్పకళ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని,గోడలపై చెక్కిన సముద్ర మథనం దృశ్యాలు,గోపికల నృత్యాలు,త్రిమూర్తుల విగ్రహాలు,ఆండాళ్ ధ్వజస్తంభం వంటి నిర్మాణాలు భక్తులను ఆకట్టుకుంటాయని వివరించారు.స్వామివారి బ్రహ్మోత్సవాలు, చైత్ర పౌర్ణమి ఉత్సవాలు, నృసింహ జయంతి వేడుకలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహించబడుతాయని తెలిపారు.ఈ పూజల్లో గుగ్గిళ్ల మాజీ సర్పంచ్ చెప్యాల శ్రీనివాస్ గౌడ్, ఇతర నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.

# గణపురంలో మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల తనిఖీ--విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి గణపురం**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో అమలవుతున్న వసతులు,నిర్వహణపై ఆయన సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం మెనూ అమలు,గ్యాస్ సరఫరా,హాస్టల్ ఇతర ప్రాథమిక సౌకర్యాలపై సిబ్బందిని ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడారు.పరీక్షల నిర్వహణ,వారి సిద్ధతపై ప్రశ్నిస్తూ,ఇప్పటివరకు జరిగిన పరీక్షలు ఎలా వ్రాశారు,మిగిలిన పరీక్షలకు ఎలా ప్రిపేర్ అవుతున్నారో తెలుసుకున్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ,మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ముఖ్యంగా ఇది ఈ పాఠశాల తొలి బ్యాచ్ కావడంతో బాధ్యతగా చదవాలని అన్నారు.అన్ని విద్యార్థులకు కలెక్టర్ తన శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల అభివృద్ధి దిశగా ప్రహరీ గోడ, సీసీ కెమెరాలు, డిజిటల్ తరగతులు, డైనింగ్ హాల్ వంటి సౌకర్యాల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి ఇందిర, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, ఎస్ఓ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యలక్ష్మి కమిటీల ఏర్పాటు అంగన్వాడీ సేవలకు బలం--పిడిశెట్టి రాజు



**తెలుగు గళం న్యూస్ హుస్నాబాద్ చిగురుమామిడి**
కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండలంలోని రేకోండ అంగన్వాడీ కేంద్రాన్ని ప్రముఖ సామాజిక కార్యకర్త, కంటెస్టెడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు సందర్శించారు.ఈ సందర్భంగా ఆరోగ్యలక్ష్మి కమిటీల ఏర్పాటు అంగన్వాడీ సేవలను మరింత బలోపేతం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రం పనితీరును పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ,ఆరోగ్యలక్ష్మి కమిటీల ద్వారా గర్భిణీలు,బాలింతలు, కిషోర బాలికలు మరియు చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టవచ్చని తెలిపారు.ఈ కమిటీల్లో మొత్తం 12 మంది సభ్యులు ఉండి, గర్భిణీలు,బాలింతలు, 0-6 సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులు పాల్గొంటారని చెప్పారు.ఈ కమిటీలు అంగన్వాడీ కేంద్రాల కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ,గర్భిణీలు బాలింతలకు సరైన పోషకాహారం అందేలా చర్యలు తీసుకుంటాయని వివరించారు.అదేవిధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఆరోగ్యలక్ష్మి కార్యక్రమంలో భాగంగా ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు బాలామృతం, గుడ్లు వంటి పోషకాహారం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.ఆరు నెలలు పూర్తయిన శిశువులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం, పిల్లల ఎదుగుదలను (గ్రోత్ మానిటరింగ్) పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. తక్కువ బరువు ఉన్న పిల్లలకు ప్రత్యేకంగా పౌష్టికాహారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ రేణుక,ఆయా స్వర్ణలత,చిన్నారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి వేగం--కలెక్టర్ ఆదేశాలు





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి గణపురం**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం మైలారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.శనివారం ఆయన ఆకస్మికంగా పాఠశాల నిర్మాణ స్థలాన్ని సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా నిర్మాణ మ్యాపును పరిశీలించిన కలెక్టర్, పనులను వచ్చే సంవత్సరం జూన్ నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు.పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా,నిర్దేశిత కాలపట్టికలోనే నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు.అదేవిధంగా టీజీఈడబ్ల్యూఐడిసి అధికారులు పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ,ఆలస్యాలు లేకుండా సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు.సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే నిర్మాణ పనులు వేగంగా పూర్తవుతాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రాజేందర్,టీజీఈడబ్ల్యూఐడిసి ఈఈ అరుణ్ కుమార్, డీఈ రామకృష్ణ, ఏఈ జీవన్, కేఎంవీ ప్రాజెక్టు సంస్థ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# హన్మకొండ నయీమ్ నగర్‌లో లెన్స్ కేర్ ఆప్టికల్స్ ప్రారంభం--ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు



**తెలుగు గళం న్యూస్ హనుమకొండ**
హనుమకొండ నగరంలోని నయీమ్ నగర్‌లో లెన్స్ కేర్ ఆప్టికల్స్ షాపును ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖులు,స్థానిక నాయకులు,వైద్య నిపుణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ సురేష్ లాల్ మాట్లాడుతూ,సామాన్య ప్రజల కంటి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఇలాంటి సేవా దృక్పథంతో ప్రారంభించిన ఆప్టికల్స్ కేంద్రాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.నయీమ్ నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే కేంద్రంగా ఇది నిలవాలని ఆకాంక్షించారు.లెన్స్ కేర్ ఆప్టికల్స్ వ్యవస్థాపకుడు బోడ రాజునాయక్ మాట్లాడుతూ,దాదాపు 10 సంవత్సరాల అనుభవంతో ఆప్టికల్ రంగంలో సేవలందిస్తున్నామని తెలిపారు.పేద మరియు మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన కంటి అద్దాలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు.కంటి సమస్యలతో బాధపడే వారికి సులభంగా సేవలు అందే విధంగా ఆధునిక సదుపాయాలతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.అదేవిధంగా,ప్రజలకు ఎటువంటి ఆర్థిక భారమూ లేకుండా,సరసమైన ధరల్లో వివిధ రకాల కంటి అద్దాలు అందించేందుకు కృషి చేస్తామని యాజమాన్యం స్పష్టం చేసింది.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా.జి.రాజునాయక్, 52వ డివిజన్ అధ్యక్షులు తడక సుమన్ గౌడ్,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రతినిధి అశ్విన్ రాథోడ్,కార్పొరేటర్ రవి నాయక్,లంబాడీల ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా రాజునాయక్,మాజీ జెడ్పిటిసి బిక్షపతి నాయక్,గానిపాక విజయ్ కుమార్,డా. వెంకట్,డా.వెంకటేశ్వర్లు,నరసింహ నాయక్, నవీన్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# బీఏఐ జాతీయ ఉపాధ్యక్షుడు వేముల సత్యమూర్తిని కలిసిన మంచాల ఎల్లయ్య

**తెలుగు గళం న్యూస్ జనగామ/జఫర్గఢ్ ఏప్రిల్ 04**
బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (బీఏఐ) జాతీయ ఉపాధ్యక్షుడిగా వరంగల్‌కు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ వేముల సత్యమూర్తి ఎన్నిక కావడంతో, శనివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపిన ఎల్లయ్య, కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సత్యమూర్తిని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్న సోమశేఖర్ పాల్గొన్నారు.



# రెండు నెలల శిశువుకు అరుదైన గుండె సమస్య - సర్జరీ చేసి కాపాడిన కిమ్స్ వైద్యులు



**హైదరబాద్ :** నెలలు నిండిన శిశువులకు అరుదైన గుండె సమస్యలు రావడం, వైద్యులు గంటల తరబడి శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడటం చాలా అరుదుగా చూస్తుంటాం. హైదరబాద్‌లోని కొండాపూర్ కిమ్స్ హాస్పిటల్ వైద్యులు కూడా ఓ అరుదైన గుండె సమస్య ఉన్న రెండు నెలల శిశువుకు సర్జరీ చేసి మళ్లీ ఊపిరి పోశారు. ఖమ్మం జిల్లాకు చెందిన దంపతులు తమ బిడ్డ ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడుతుందని ఆసుపత్రికి తీసుకురాగా, వైద్య పరీక్షల్లో హృదయానికి రంధ్రం పడిందని తేలడంతో, ఆ చిట్టి గుండెకు అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్స చేసి పాపను రక్షించారు?సమస్య ఇదే : ఖమ్మం జిల్లాకు చెందిన దంపతులు తమ రెండు నెలలున్న పాప శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుండటంతో వెంటనే హైదరాబాద్? కొండాపూర్?లోని కిమ్స్? హాస్పిటల్?కు తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు శిశువును చూసి గుండె వైఫల్య లక్షణాలతో ఉన్నట్లు గుర్తించి, వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్డియాలజిస్ట్ డాక్టర్లు నిర్వహించిన వైద్య పరీక్ష(ఎకోకార్డియోగ్రామ్)లో "అనోమలస్ రైట్ కరోనరీ ఆర్టరీ ఫ్రమ్? ద పల్మనరీ ఆర్టరీ" (ఏఆర్?సీఏపీఏ) అనే అరుదైన గుండె సమస్య ఉన్నట్లు తేలింది. అంటే, సాధారణంగా గుండెకు శుభ్రమైన రక్తాన్ని అందించే రక్తనాళం (కొరోనరీ ఆర్టరీ) ప్రత్యేక మార్గమైన మహా ధమని (అయోర్టా) నుంచి రావాలి. కానీ, ఈ చిన్నారిలో అందుకు భిన్నంగా ఊపిరితిత్తులకు వెళ్లే రక్తనాళం (పల్మనరీ ఆర్టరీ) నుంచి వస్తోంది.పసి హృదయానికి ఏమీ కాకుండా : ఈ సమస్యకు చేసే శస్త్రచికిత్సలో భాగంగా, రైట్ కొరోనరీ ఆర్టరీని పల్మనరీ ఆర్టరీ నుంచి వేరు చేసి, ప్రత్యేక 'హుడ్ టెక్నిక్' సహాయంతో మహా ధమనికి అనుసంధానం చేసినట్లు వైద్యులు తెలిపారు. దీంతో గుండె నుంచి సరఫరా చేసే రక్తనాళానికి ఒక కొత్త నాళాన్ని అతికిస్తారు. దీని ద్వారా రక్త ప్రసరణలో ఇబ్బంది లేకుండా ఉంటుందని డాక్టర్లు వివరించారు. సర్జరీ అనంతరం రక్తం గడ్డకట్టకుండా ఉండేందుకు కావాల్సిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్? తర్వాత శిశువును నీయోనేటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్? (ఐసీయూ)లో ఉంచి వెంటిలేటర్ సపోర్ట్, ఇనోట్రోప్స్ సహాయం, అవసరమైన చోట పెరిటోనియల్ డయాలిసిస్ వంటి చికిత్స అందించి చికిత్సను విజయవంతం చేశారు.కష్టంతో కూడుకున్న పని : సాధారణంగా పెద్ద వారిలో అయితే, వారి ఆరోగ్య పరిస్థితి ఆధారంగా అందుకు తగిన ఏర్పాట్లు చేసి వెంటనే సర్జరీ చేస్తారు. కానీ, ఇలాంటి శిశువులకు గుండెకు ఆపరేషన్? చేయడం సవాలుతో కూడుకున్నదని డాక్టర్లు చెబుతున్నారు. వారి రక్తనాళాలు చాలా చిన్నగా ఉండటం, శరీర సామర్థ్యం పరిమితంగా ఉండి, శస్త్రచికిత్స చేసే సమయంలో రక్త ప్రసరణ, శరీర ఉష్ణోగ్రత నియంత్రణ చేయడం చాలా కష్టంగా ఉంటుందని వైద్యులు పేర్కొంటున్నారు. అయితే, అన్ని సవాళ్లను అధిగమిస్తూ ఈ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేశామని, ప్రస్తుతం శిశువు ఆరోగ్యంగా ఉండటంతో నీయోనేటల్ ఐసీయూ నుంచి డిశ్చార్జ్ చేసినట్లు వైద్యులు తెలిపారు.చాలా అరుదైన కేసు : ఈ ఏఆర్?సీఏపీఏ అనేది చాలా అరుదైన గుండె లోపమని డాక్టర్లు చెబుతున్నారు. ఇలాంటి కేసులు సుమారు 0.25 శాతం మాత్రమే కనిపిస్తాయని వివరించారు. ఈ సమస్య తీవ్రమైన సందర్భాల్లో శిశువు ఆకస్మిక మరణానికి కూడా దారితీసే ప్రమాదం ఉందని వైద్యులు తెలుపుతున్నారు. కాగా, ఈ శస్త్రచికిత్సలో కిమ్స్ కార్డియాక్ వైద్య బృందం డా. సి.అపర్ణ నేతృత్వంలోని సీనియర్ పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ డా.అనిల్, కార్డియాక్ అనస్థీషియాలజిస్ట్ డా. నాగరాజన్, నీయోనటాలజీ బృందం డా. విశ్వనాథ్, డా. అమిత్, డా. ఇషిత, డా. రాజశేఖర్ సర్జరీలో పాల్గొని శిశువును రక్షించారు.

ఈ ఘటన ద్వారా పుట్టుకతో వచ్చే గుండె లోపాలను త్వరగా గుర్తించడం, సరైన సమయంలో చికిత్స అందించడం ఎంత ముఖ్యమో మరోసారి స్పష్టం చేసింది. ఆధునిక నీయోనటల్ కార్డియాక్ కేర్ సౌకర్యాలు అందుబాటులో ఉండటం వల్ల ఇలాంటి ప్రాణాపాయ పరిస్థితుల్లో కూడా చిన్నారుల ప్రాణాలు కాపాడవచ్చని డాక్టర్లు తెలియజేశారు.

# నారాయణగిరి ఎస్‌సి కాలనీలోని యువత ఆదర్శం

**మృతి చెందిన కుటుంబాలకు రూ.5,000 చొప్పున చేయూత**



**ధర్మసాగర్, ఏప్రిల్ 4 (తెలుగు గళం):**
ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలోని ఎస్‌సి కాలనీలో యువత సేవా భావంతో ఆదర్శంగా నిలుస్తున్నారు. కాలనీలో ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని సంకల్పంతో ముందుకు వస్తున్నారు.ఇటీవల కాలనీలోని వక్కల కొమురయ్య మృతి చెందగా, యూత్ కాలనీ యువత సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి సానుభూతి తెలియజేసి, కష్టసమయంలో తాము తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు.యువత సభ్యులు మాట్లాడుతూ, సమాజంలో బాధలో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి మనిషి బాధ్యత అని పేర్కొన్నారు. కాలనీలో ఎవరికి ఇలాంటి పరిస్థితి వచ్చినా అందరం ఒక కుటుంబంగా ఉండి సహాయం చేయాలని తెలిపారు.చిన్న సహాయం అయినా బాధలో ఉన్న కుటుంబాలకు కొంత ఊరటనిస్తుందని చెప్పారు.ఈ కార్యక్రమం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు మద్దతు లభిస్తోందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. యువత సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, ఇతర ప్రాంతాల యువత కూడా వీరిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని యువత సభ్యులు తెలిపారు. సమాజానికి సేవ చేయడం గొప్ప ధర్మమని మరోసారి చాటి చెప్పారు.

# అందుబాటులో వైద్యం ప్రభుత్వాల బాధ్యత

**- 80% వైద్యం కార్పొరేట్, ప్రైవేట్ చేతుల్లో..**
**- ఆకలి సూచీలో 123 దేశాల్లో 102వ స్థానం**
**- 18 శాతం ఫార్మా కంపెనీల పైనే ప్రభుత్వ నియంత్రణ**
**- బీవీకే - సీపీఐ (ఎం) ఖమ్మం 2 టౌన్ కమిటీ మెగా మెడికల్ క్యాంపు సభలో డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**
**- బీపీ, షుగర్ నెల నెల ఉచిత మెడికల్ క్యాంపు దశాబ్ద కాలం పూర్తవుతున్న సందర్భంగా మెగా వైద్య శిబిరం సక్సెస్**











**తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఏప్రిల్ 03, ఖమ్మం జిల్లా :**
పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యం అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని ప్రముఖ వైద్యులు యలమంచిలి రవీంద్రనాథ్, సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. ఆరోగ్యం శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక అంశాలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు. దీనిలో ఒక శారీరక రుగ్మతలకు మాత్రమే డాక్టర్లు వైద్యం అందిస్తారని చెప్పారు. మిగతా అంశాలు ప్రభుత్వాల తీరుపై ఆధారపడి ఉంటాయని అన్నారు. బీపీ, షుగర్ నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు దశాబ్ద కాలం పూర్తవుతున్న సందర్భంగా బోడేపూడి విజ్ఞాన కేంద్రం (బీవీకే) - సీపీఐ (ఎం) ఖమ్మం 2 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని మంచికంటి ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన మెగా మెడికల్ క్యాంపు సభలో ముఖ్య ఉపన్యాసం చేశారు. వీవీసీ సంస్థల అధినేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కురివెళ్ల ప్రవీణ్ కుమార్, ప్రముఖ వ్యాపారవేత్త భీమనాదుల పుల్లారావు, డాక్టర్ చీకటి భారవి, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తదితరులు ఈ క్యాంపునకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**- పవిత్రమైన వృత్తులు వ్యాపారీకరణ**
ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ రవీంద్రనాథ్, సుదర్శన్ రావు మాట్లాడారు. పవిత్రమైన వృత్తులన్నీ వ్యాపారీకరించబడతాయని కారల్ మార్క్స్ చెప్పినట్టుగానే వైద్యం ప్రజలకు అందుబాటులో లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. 80 శాతం వైద్యం కార్పొరేట్, ప్రైవేట్ చేతుల్లో ఉండగా 20% మాత్రమే ప్రభుత్వ ఆధీనంలో ఉందని అన్నారు. ఫార్మా పరిశ్రమ అంతా ప్రైవేటు, విదేశీ కంపెనీల చేతుల్లో ఉందన్నారు. కేవలం 18 శాతం మందులపై మాత్రమే ప్రభుత్వ నియంత్రణ ఉందని తెలిపారు. ఫార్మా కంపెనీలకు ప్రయోజనాలు చేకూరుస్తూ 9000 కోట్లు ఎలక్టోరల్ బాండ్ల రూపంలో పొందడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఆకలి సూచీలో ప్రపంచంలోనే 123 దేశాల్లో ఇండియా 102 వ స్థానంలో ఉందనే విషయాన్ని గ్రహించాలన్నారు. స్థూల ఆదాయంలో .5% మాత్రమే వైద్యంపై ఖర్చు చేస్తున్నారంటే అవమానకరం అన్నారు. ప్రతిలక్షమందిలో చైనాలో 29 ప్రసూతి మరణాలు సంభవిస్తుంటే ..దేశంలో 145 చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. సీపీఐ(ఎం) అధికారంలో ఉన్న కేరళలో వెయ్యి మందికి 5 శిశు మరణాలు చోటు చేసుకుంటుంటే బిజెపి పాలిత రాష్ట్రాలు మధ్యప్రదేశ్, యూపీల్లో 36 మంది చనిపోతున్నారని తెలిపారు. రూ. 100 ఫీజు తో నెలకు సరిపడా మందులు అందిస్తూ పదేళ్లుగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆరోగ్య రంగహౌస్ కమిటీ సభ్యుడిగా దివంగత ఎమ్మెల్యే బోడేపూడి వెంకటేశ్వరరావు పేదలకందే వైద్య సేవలపై చూపించిన శ్రద్ధను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

**- బీవీకే- సీపీఐ (ఎం) టూ టౌన్ కమిటీ పదేళ్ల వైద్య శిబిరం**
సభ ప్రారంభానికి ముందు సీపీఐ (ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ బీవీకే- సీపీఐ (ఎం) టూ టౌన్ కమిటీ పదేళ్ల హెల్త్ క్యాంపు ప్రస్థానాన్ని క్లుప్తంగా వివరించారు. ప్రతినెలా మొదటి శనివారం నిర్వహించే ఈ మెడికల్ క్యాంపుకు మొదట్లో 40-50 మంది హాజరయ్యేవారని, ఇప్పుడు 500 మందికి పైగా వస్తున్నారని తెలిపారు. పేదలు మధ్య తరగతికి అందుబాటులో ఉండేలా ఈ మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశామన్నారు. రూ.3వేలకు పైగా ఖర్చు అయ్యే బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల మందులను కేవలం రూ. 100కు అందిస్తున్నట్లుగా తెలిపారు. పక్షవాతం, కార్డియాలజీ, కిడ్నీ సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ టెస్టులు ఇలా విభాగాల వారీ వైద్య సేవలకు ఈ శిబిరం వేదికైందని వివరించారు. రిటైర్డ్ ఉద్యోగులు, ప్రముఖులు, పార్టీ శ్రేణులు అందిస్తున్న సహాయ సహకారాలతో పది ఏండ్లుగా ఈ హెల్త్ క్యాంపు ను కొనసాగిస్తున్నామని అన్నారు. పదేండ్ల సందర్భంగా 7, 8 విభాగాలకు సంబంధించిన వైద్య సేవల కోసం ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. చివరగా ఈ వైద్య శిబిరానికి సహకరిస్తున్న దాతలు వివిసి రాజా, కురువెళ్ల ప్రవీణ్, భీమనాదుల పుల్లారావు, డాక్టర్లు చీకటి భారవి, రవీంద్రనాథ్, రంగారావు, సుబ్బారావుతో పాటు మెగా హెల్త్ క్యాంపు నిర్వహణకు హాజరైన డాక్టర్లను సన్మానించారు. బీవీకే వైస్ చైర్మన్ యలమద్ది శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ పేర్ల హర్ష తేజ, సీనియర్ డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, కిడ్నీ స్పెషలిస్ట్ యలమూడి మనోజ్, డాక్టర్ రావెళ్ళ రంజిత్, కంటి వైద్య నిపుణులు అడప జయశ్రీ, చెస్ట్ స్పెషలిస్ట్ యమున, డాక్టర్ రజిత, స్కిన్ స్పెషలిస్ట్ శ్రీలేఖ, క్యాన్సర్ స్పెషలిస్ట్ రావూరి హర్ష, డాక్టర్ వినీషా, తన్మయి, రంగారావు, సురేష్ తో పాటు సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాస్, మెరుగు సత్యనారాయణ, బోడపట్ల సుదర్శన్, పొన్నం వెంకటేశ్వరరావు, పారుపల్లి ఝాన్సీ, ఎం. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బాయ్స్ హై స్కూల్ లో భారతీయ భాషా దినోత్సవం వేడుకలు

**- ముఖ్య అతిథులు మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ అదనపు కలెక్టర్ వై వి గణేష్.**







**తెలుగు గళం న్యూస్ నర్సంపేట ఏప్రిల్ / 4** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నర్సంపేట పట్టణంలోని బాయ్స్ హై స్కూల్ నందు నిర్వహించిన భాషా దినోత్సవ వేడుకల్లో ప్రధానోపాధ్యాయుల, సభాధ్యక్షులు సారయ్య పిలుపు మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మి రామానంద్ ,డిప్యూటీ కలెక్టర్ వై వి గణేష్ మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలకు మరియు అస్థిత్వానికి మాతృభాష పునాది అని దానిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత విద్యార్థులు మరియు యువత మాతృభాషలో పట్టు సాధించడం ద్వారానే సృజనాత్మకత మెరుగుపడుతుందని ఇంగ్లీష్ భాష ఉపాధి కోసం నేర్చుకోవచ్చు కానీ తెలుగు భాష మన జీవితం సంస్కృతి కోసం నేర్చుకోవాలని తెలుగు భాషాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుపుతూ తెలుగు భాష పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు చైర్పర్సన్, అదనపు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బాయ్స్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు డిగ్రీ కాలేజీ ప్రధాన ఉపాధ్యాయులు బాయ్స్ హై స్కూల్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు విద్యార్థుల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బీజేపీ నాయకులు వెన్నంపెల్లి పాపయ్య





**తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలంలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబాలను బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపెల్లి పాపయ్య పరామర్శించారు.కుటుంబ సభ్యులను కలిసి వారి దుఃఖంలో భాగస్వామ్యమై ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జూబ్లీ నగర్ గ్రామానికి చెందిన కాటం వీరారెడ్డి,పింగిళి శ్రీనివాస్ రెడ్డి కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.అలాగే నారాయణపూర్ గ్రామానికి చెందిన అప్పం చేరాలు తల్లి ఐలుకొమ్రమ్మ మరణంతో వారి కుటుంబాన్ని కలిసి ఓదార్పు తెలిపారు.అదేవిధంగా రూపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పరిపాటి గోవర్దన్ రెడ్డి తల్లి లక్ష్మి మరణంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు.రెపాక గ్రామానికి చెందిన బీజేపీ మాజీ బూత్ అధ్యక్షులు సుదమల్ల ప్రశాంత్ అమ్మమ్మ పొనగంటి లక్ష్మి మరణంపై కూడా వారి కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వెన్నంపెల్లి పాపయ్య మాట్లాడుతూ,ఇలాంటి క్లిష్ట సమయంలో కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాధలో ఉన్న కుటుంబాలకు ధైర్యం నూరిపోసి, అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పార్లమెంట్ కో-కన్వీనర్ లింగంపెల్లి ప్రసాదరావు, బీజేపీ మండల అధ్యక్షులు బండి శ్రీనివాస్,జిల్లా నాయకులు ఎర్రం సదాశివుడు,భాగర్తిపేట సర్పంచ్ పెరుమాండ్ల శ్రీలత తిరుపతి గౌడ్,నారాయణపూర్ ఉప సర్పంచ్ మోటం మౌనిక రాజశేఖర్,మండల ఉపాధ్యక్షులు ఎల్లవుల రాజు, సర్వు కుమార్,కోశాధికారి పింగిళి రవీందర్ రెడ్డి, మండల నాయకులు మామిడిశెట్టి రాజు, చావటి సంతోష్, బూత్ అధ్యక్షులు కన్నెబోయిన భాస్కర్, బొడ్డిరెడ్డి గోవర్దన్ రెడ్డి, పోనగంటి శ్రీను, పగడాల మనోహర్, రెపాక గ్రామ వార్డు సభ్యులు రాజు, నవనీత తదితరులు పాల్గొన్నారు.

# రోహిత్, విరాట్ ఫ్యూచర్‌పై యువీ సంచలన వ్యాఖ్యలు



: భారత క్రికెట్‌కు దశాబ్ద కాలంగా ఎనలేని సేవలు అందించిన రోహిత్, విరాట్ వంటి ఆటగాళ్లను కెరీర్ చివరి దశలో చీకట్లో ఉంచడం ఏమాత్రం సమంజసం కాదని యువరాజ్ సింగ్ అభిప్రాయపడ్డాడు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, సెలెక్టర్లు ఈ దిగ్గజాలతో ముఖాముఖి కూర్చుని నిజాయితీగా చర్చించాలని కోరారు. భారత క్రికెట్‌లో ఆటగాళ్ల మొహం మీద నిజం చెప్పే సంప్రదాయం లేదని, కానీ ఇప్పుడు ఆ పద్ధతి మారాలని యువీ స్పష్టం చేశాడు. ఒకవేళ జట్టు యాజమాన్యం యువకుల వైపు మొగ్గు చూపాలనుకుంటే, ఆ విషయాన్ని ముందే చెబితే ఆటగాళ్లు గౌరవంగా తప్పుకుంటారని ఆయన పేర్కొన్నాడు.ఐపీఎల్ తర్వాతే తేల్చాలి..ప్రస్తుత ఐపీఎల్ ముగిసిన వెంటనే ఈ చర్చలు జరగాలని యువరాజ్ సూచించాడు. భవిష్యత్తులో తమను పరిగణనలోకి తీసుకోవడం లేదని విన్నప్పుడు ఆటగాళ్లకు బాధ కలగవచ్చు, కానీ ఏడాది తర్వాత ఆ నిజాయితీని వారే అభినందిస్తారని ఆయన అన్నారు. విరాట్ కోహ్లీ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని, ఐసీసీ ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 స్థానాన్ని మళ్ళీ దక్కించుకోవడం అతని సత్తాకు నిదర్శనమని గుర్తు చేశాడు. 2027 నాటికి కూడా విరాట్ ఫిట్‌నెస్, పరుగుల దాహం అతడిని ప్రపంచకప్‌కు తీసుకెళ్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.రోహిత్ శర్మ ఫామ్, సవాళ్లు..మరోవైపు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ప్రదర్శనపై భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆస్ట్రేలియాపై సిడ్నీలో అద్భుతమైన సెంచరీతో సచిన్ రికార్డును సమం చేసిన రోహిత్, 38 ఏళ్ల వయస్సులో మళ్ళీ అగ్రస్థానానికి చేరాడు. అయితే, ఇటీవల న్యూజిలాండ్‌తో జరిగిన సిరీస్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. అయినప్పటికీ, రోహిత్ వంటి ప్రపంచ విజేత కెప్టెన్‌కు తగిన గౌరవం దక్కాలని యువరాజ్ కోరాడు. యశస్వి జైస్వాల్ వంటి యువకులు సిద్ధంగా ఉన్నా, ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీలు కేవలం యువతతోనే గెలవలేమని, అనుభవం కూడా తోడవ్వాలని ఆయన హెచ్చరించాడు.బీసీసీఐ వ్యూహాలు, కీలక సమావేశం..భవిష్యత్తు సవాళ్లను దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ ఇప్పటికే అప్రమత్తమైంది. గౌతమ్ గంభీర్, అజిత్ అగార్కర్‌లను రాయ్‌పూర్ వేదికగా కీలక సమావేశానికి బోర్డు పిలిచింది. సీనియర్ ఆటగాళ్లతో కమ్యూనికేషన్ గ్యాప్‌ను తొలగించి, 2027 ప్రపంచకప్ కోసం ఒక స్పష్టమైన ప్రణాళికను రూపొందించడమే ఈ భేటీ ప్రధాన ఉద్దేశం. కోహ్లీ, రోహిత్ వంటి అనుభవజ్ఞుల అవసరం జట్టుకు ఎంత ఉందో, వారి స్థానంలో వచ్చే యువకుల సంసిద్ధతను కూడా బోర్డు బేరీజు వేయనుంది.

# ఇదేందయ్యా ఇది మ్యాచ్ చూస్తూ ఇవేం పనులు



ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ తరపున ఆడుతున్న యుజ్వేంద్ర చాహల్, గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచాడు. 4 ఓవర్లలో కేవలం 28 పరుగులు ఇచ్చి 2 కీలక వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఇలాంటి సానుకూల సమయంలో, చాహల్ ఇద్దరు యువతులతో కలిసి ఉన్నట్లుగా చూపిస్తున్న ఒక వీడియో ఇంటర్నెట్‌లో విపరీతంగా చక్కర్లు కొడుతోంది. అందులో ఒక యువతి చాహల్ ఒడిలో కూర్చున్నట్లుగా ఉన్న దృశ్యాలు అభిమానులను ఆశ్చర్యానికి గుచేశాయి.

వీడియో వెనుక అసలు వాస్తవం..

ఈ వైరల్ వీడియోపై లోతుగా విచారణ జరపగా, అది పూర్తిగా నకిలీదని తేలింది. ఆధునిక 'కృత్రిమ మేధస్సు' (ఏఐ) సాంకేతికతను ఉపయోగించి సృష్టించిన 'డీప్‌ఫేక్' వీడియోగా దీనిని నిర్ధారించారు. చాహల్ కీర్తిని దెబ్బతీయడానికి, ఆయన వ్యక్తిగత ప్రతిష్టను మంటగలిపేందుకు ఎవరో కావాలనే ఈ కుట్రకు పాల్పడ్డారు. సెలబ్రిటీల ముఖాలను వేరొకరి శరీరాలకు తగిలించి సృష్టించే ఇటువంటి నకిలీ కంటెంట్ పట్ల నెటిజన్లు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఇలాంటి వివాదాలు ఎన్ని వచ్చినా, మైదానంలో చాహల్ ప్రస్థానం అజేయంగా సాగుతోంది. ఐపీఎల్ చరిత్రలో 200 వికెట్ల మైలురాయిని దాటిన ఏకైక బౌలర్‌గా ఆయన రికార్డు సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ సీజన్‌లోనూ మధ్య ఓవర్లలో ప్రత్యర్థి జట్ల భాగస్వామ్యాలను విడదీస్తూ పంజాబ్ జట్టుకు ప్రధాన అస్త్రంగా మారాడు. భారత జట్టులోకి తిరిగి రావాలనే పట్టుదలతో ఉన్న చాహల్, తన ఫిట్‌నెస్ కోసం మద్యం అలవాటును కూడా మానుకుని కఠిన శిక్షణ పొందు తున్నాడు.అభిమానులకు విజ్ఞప్తి. సాంకేతికత పెరిగిన కొద్దీ ప్రముఖులపై ఇటువంటి సైబర్ దాడులు పెరిగిపోతున్నాయి. తప్పుడు సమాచారాన్ని నమ్మే ముందు దాని మూలాలను తనిఖీ చేసుకోవాలని క్రీడాభిమానులకు నిపుణులు సూచిస్తున్నారు. చాహల్ వంటి గొప్ప క్రీడాకారుడిపై జరుగుతున్న ఈ డిజిటల్ దాడిని ఖండిస్తూ, అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆటపై దృష్టి సారించిన చాహల్, ఈ అసత్య ప్రచారాలను పట్టించుకోకుండా తన విజయ పరంపరను కొనసాగిస్తున్నాడు.

# ఎక్కడి నుంచో వచ్చిన ధోనీ కెప్టెన్ అయ్యాడు'





2026 ఐపీఎల్‌కు సన్‌రైజర్స్ హైదం ాబాద్ జట్టు కొత్త కెప్టెన్ ఎంపికపై మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఫ్రాంచైజీ మేనేజ్‌మెంట్ యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మను కెప్టెన్‌గా నియమించకపోవ దంపై యువీ అసంతృప్తి వ్యక్తం చేశాడు. అయితే ఈ సీజన్? ప్రారంభానికి ముందు పాట్ కమిన్స్? అందుబాటులో లేకపోవడంతో మేనేజ్?మెంట్ ఇషాన్?ను కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించగా, అభిషేక్?ను వైస్ కెప్టెన్?గా నియమించింది. దీనిపై రీసెంట్?గా ఓ పాడ్?కాస్ట్?లో పాల్గొన్న యువీ ఈ మేరకు వ్యాఖ్యలు చేశాడు.


'కెప్టెన్సీ విషయంలో సన్?రైజర్స్ నిర్ణయం నాకు నిరాశ కలిగించింది. నేను ఇషాన్ కిషన్ ఆటను కూడా ఇష్టపడతాను. అతడి ఎదుగుదల, టీమ్ఇండియాలోకి కమ్?బ్యాక్ ఇవన్నీ చూశాను. కానీ ఒక ఆటగాడి కోణంలో ఆలోచన ఎలా ఉంటుందో ఉదాహరణ చెబుతాను. వరల్డ్?కప్? కంటే ముందు దేశవాళీలో ఇషాన్ తన జట్టును ఛాంపియన్?గా నిలిపాడు. దీంతో అతడు ప్రపంచకప్?లోకి వచ్చాడు. అక్కడ కూడా పరుగులు సాధించాడు. దీంతో ఐపీఎల్?లో ఇషాన్ కెప్టెన్ అయ్యాడు. ఇక ఫ్రాంచైజీ క్రికెట్ విషయానికి వస్తే, అభిషేక్ సన్?రైజర్స్? ఫ్రాంచైజీకి గత ఏడేళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. నిలకడ చూపిస్తూ జట్టు కోసం ఆడుతున్నాడు''అతడు కూడ తన స్టేట్? లెవెల్ టీమ్?కు కెప్టెన్?గా వ్యవహరించాడు. అయినప్పటికీ అతడికి కెప్టెన్సీ దక్కకపోతే అతను ఎలాంటి మైండ్?సెట్?తో ఫ్రాంచైజీ క్రికెట్ ఆడతాడు? అయితే ఇక్కడ మంచి విషయం ఏమిటంటే?, ఇషాన్? కిషన్?తో తనకు మంచి బాండింగ్ ఉందని అభిషేక్ చెప్పాడు' అని యువరాజ్ అన్నాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది.ధోనీ మధ్యలో భారత జట్టులో ఉన్నప్పుడు, ఉండేవారు. నేను జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఉండేవాడిని. ఇది 2007 నాటి మాట. కానీ కారణాలు ఏవైనప్పటికీ ధోనీ సడెన్?గా కెప్టెన్ అయ్యాడు. ధోనీని కెప్టెన్ చేసినప్పుడు, భారత్?కు నాయకత్వం వహించి గొప్ప విజయాలు సాధించడం అతనికి రాసిపెట్టి ఉన్నట్లుగా అనిపించింది. అది జరగక తప్పదు. కానీ ఒక ఆటగాడి కోణం నుంచి చూస్తే మాత్రం, ఒక వ్యక్తి ఎన్నో ఏళ్లుగా జట్టు కోసం శ్రమించిన తర్వాత కూడా కెప్టెన్సీ దక్కకపోవడం నిజంగా నిరాశ కలిగిస్తుంది' అని యువీ అన్నాడు.అయితే సన్?రైజర్స్ రెగ్యులర్ సారథి కమిన్స్? కొన్ని నెలల కిందటే గాయపడ్డాడు. ఈ సీజన్? సమయానికి కోలుకోలేదు. దీంతో మేనేజ్?మెంట్ ఇషాన్?ను కెప్టెన్?గా నియమిస్తూ ప్రకటన చేసింది. కమిన్స్ గైర్హాజరీలో జట్టును నడిపించనున్నట్లు తెలిపింది. ఇక కమిన్స్? ఈ సీజన్? మధ్యలో జట్టులోకి వచ్చే ఛాన్స్ ఉంది. అప్పటిదాకా ఇషాన్ కిషనే సన్?రైజర్స్?కు సారథిగా వ్యవహరించనున్నాడు. ఇప్పటిదాకా అతడి నాయకత్వంలో హైదరాబాద్ రెండు మ్యాచ్?లు ఆడగా, ఒకదాంట్లో ఓడి, ఒకదాంట్లో విజయం సాధించింది.

# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి బ్యాడ్‌న్యూస్ బిగ్ షాక్ ఇవ్వబోతున్న కేంద్రం




ప్రైవేట్ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం బిగ్ షాక్ ఇవ్వనుందని తెలుస్తోంది. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్(ఈపీఎఫ్‌వో) ఖాతాదారులకు బ్యాడ్ న్యూస్ అందించనుంది. పీఎఫ్ బ్యాలెన్స్ మొత్తంపై కేంద్ర ప్రభుత్వం వార్షిక వడ్డీ రేటును అందిస్తూ ఉంటుంది. కానీ ఈ సారి వడ్డీ రేటులో కేంద్రం కొత్త పెట్టనుందని తెలుస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి 8.25 శాతం వడ్డీని ప్రకటించింది. కానీ 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇంకా ఎంత వడ్డీ ఇస్తామనేది ప్రకటించలేదు. త్వరలోనే ఈ వడ్డీ రేట్లను ప్రకటించనుండగా.. ఈ సారి తగ్గించనుందని సమాచారం. త్వరలో జరగనున్న ట్రస్టీల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే పీఎఫ్ అకౌంట్లు ఉన్నవారికి షాక్ అని చెప్పవచ్చు.ఎంత తగ్గించే అవకాశం ఉందంటే..?2025-26 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటు 8 నుంచి 8.20 శాతంగా ఉండనుందని తెలుస్తోంది. ప్రస్తుతం వడ్డీ రేటు 8.25 శాతంగా ఉండగా.. ఇందులో కొత్త విధించనున్నారని సమాచారం. ఈపీఎఫ్‌వోకు సంబంధించిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు వడ్డీ రేటును నిర్ణయిస్తూ ఉంటాయి. మార్చిలో ఈ ట్రస్టీల సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో వడ్డీ రేట్లను నిర్ణయించి కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదానికి పంపుతారు. ఆర్థికశాఖ అనుమతి ఇచ్చిన అనంతరం ఈపీఎఫ్‌వో అధికారికంగా వడ్డీ రేట్ల గురించి ప్రకటన విడుదల చేస్తుంది.పీఎఫ్ వడ్డీ లెక్కింపు ఎలా..?నెలవారీ ప్రాతిపదికన ఈపీఎఫ్ వడ్డీను లెక్కిస్తారు. ప్రతీ ఆర్థిక సంవత్సరం చివరిలో వీటిని జమ చేస్తారు. ఉదాహరణకు వార్షిక వడ్డీ రేటు 8.25 శాతంగా జమ చేస్తారు. యజమాని వాటా 12 శాతం ఉంటే.. నెలవారీ రేటు సుమారు 0.688 శాతంగా ఉంటుంది. ఉద్యోగి బేసిక్ శాలరీ, డీఏలో 12 శాతం ఈపీఎఫ్‌కు జమ చేస్తారు. యజమాని వాటా 12 శాతం విభజించబడింది. ఇందులో 8.33 శాతం ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్ (ఙూూ)లో జమ చేస్తారు. ఇది నెలకు గరిష్టంగా రూ. 1,250 వరకు ఉంటుంది. ఇక మిగిలిన 3.67 శాతం ఈపీఎఫ్ ఖాతాకు జమ అవుతుంది. ఇప్పుడు వడ్డీ తగ్గించడం వల్ల పీఎఫ్ సేవింగ్స్‌పై వచ్చే వడ్డీ గత ఏడాది కంటే తక్కువగా వస్తుంది.త్వరలో కొత్త యాప్‌అటు ఏప్రిల్‌లో ఈపీఎఫ్‌వో కొత్త యాప్ రానుంది. ఈ యాప్‌లో యూపీఐ ద్వారా మనీ విత్ డ్రా చేసుకునే సౌకర్యంతో పాటు పాస్ బుక్ డీటైల్స్ చేసుకోవచ్చు. ఇక క్లెయిమ్స్ చాలా వేగంగా పరిష్కారం అవుతాయి. అలాగే ఉద్యోగులు ఫిర్యాదు చేయడానికి ఆప్షన్ ఉంటుంది. వేగంగా ఫిర్యాదులు పరిష్కరించేలా చర్యలు చేపడతారు. ఈ యాప్‌లో పీఎఫ్ సేవలు అన్నీ ఒకేచోట అందుబాటులో ఉండనున్నియ.

# బ్యాంక్ లోన్ కట్టలేకపోతున్నారా?




సొంత ఇల్లు అనేది ప్రతి ఒక్కరి కల. ఈ కల సాకారం కోసం చాలామంది హోమ్ లోన్ (గృహ రుణం) తీసుకుంటారు. అయితే ఉద్యోగం పోవడం, అనారోగ్యం లేదా ఇతర ఆర్థిక ఇబ్బందుల వల్ల కొన్నిసార్లు జువీ×లు చెల్లించడం కష్టమవుతుంది. అటువంటి పరిస్థితిలో బ్యాంకులు ఎలా స్పందిస్తాయి? మనకున్న మార్గాలేంటి? పూర్తి వివరాలు ఇక్కడ ఉన్నాయి. 1. జువీ×లు ఆగిపోతే ఏం జరుగుతుంది?ఒకటి లేదా రెండు జువీ×లు: ఒకటి రెండు నెలలు చెల్లించకపోతే బ్యాంకులు ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌ల ద్వారా రిమైండర్లు పంపిస్తాయి. కొంత జరిమానా (ౄవఋశ్రీఎ) విధిస్తాయి.వరుసగా మూడు జువీ×లు: మీరు వరుసగా మూడు నెలలు లోన్ కట్టకపోతే, బ్యాంకులు ఆ రుణాన్ని ఛీూూ (చీశీఅ-ౖవతీటశీతీఎఱఅస్త ూంంవ్ -- నిరర్థక ఆస్తి) గా గుర్తిస్తాయి. ఇది ప్రమాదకర సంకేతం.

సిబిల్ స్కోర్: లోన్ కట్టకపోతే మీ సిబిల్ స్కోర్ దారుణంగా పడిపోతుంది. భవిష్యత్తులో మీకు మరెక్కడా అప్పు పుట్టదు.2. బ్యాంకు తీసుకునే చట్టపరమైన చర్యలు రుణం చెల్లించలేరని బ్యాంకు నిర్ధారణకు వస్తే సర్ఫేసీ చట్టం ప్రకారం చర్యలు చేపడుతుంది. బ్యాంకు మీకు 60 రోజుల గడువుతో చివరి నోటీసు పంపుతుంది. ఆ గడువులోగా బకాయిలు చెల్లించాలి.

ఆస్తి స్వాధీనం: నోటీసు కాల పరిమితి ముగిసిన తర్వాత కూడా స్పందించకపోతే, కోర్టుతో సంబంధం లేకుండానే బ్యాంకు మీ ఆస్తిని స్వాధీనం చేసుకునే హక్కు కలిగి ఉంటుంది.

3. మీ ముందున్న మార్గాలు ఏమిటి?:

పరిస్థితి చేయి దాటకముందే మీరు ఈ క్రింది పద్ధతులను అనుసరించవచ్చు. 60 రోజుల గడువు ఉన్నప్పుడే బ్యాంకు అధికారులను కలిసి మీ ఆర్థిక పరిస్థితిని వివరించండి. జరిమానాతో కొంత సమయం అడగవచ్చు లేదా లోన్ రీస్ట్రక్చరింగ్ (వాయిదాల పెంపు) గురించి మాట్లాడవచ్చు.స్వయంగా విక్రయించడం: బ్యాంకు వేలం వేసే వరకు వేచి చూడకండి. బ్యాంకు వేలంలో తక్కువ ధర వచ్చే అవకాశం ఉంటుంది. మీరే స్వయంగా ఇంటిని అమ్మి, బ్యాంకు అప్పు తీర్చి, మిగిలిన సొమ్మును మీరు ఉంచుకోవడం ఉత్తమం.ఏజెంట్ల తనిఖీ: రికవరీ ఏజెంట్లు మీ ఇంటికి వస్తే భయపడకండి. వారి ఐడి కార్డు మరియు బ్యాంకు అథరైజేషన్ లెటర్ చూపమని అడిగే హక్కు మీకు ఉంది.4. ఇల్లు వేలం వేస్తే పరిస్థితి ఏంటి?బ్యాంకు మీ ఇంటిని వేలం వేసినప్పుడు, వచ్చిన సొమ్ములో నుంచి మొదట వారి అప్పును (వడ్డీతో సహా) మినహాయించుకుంటుంది. ఒకవేళ అప్పు కంటే ఎక్కువ సొమ్ము మిగిలితే, ఆ మిగిలిన మొత్తాన్ని చట్టప్రకారం కే తిరిగి ఇచ్చేయాలి.ఈఎంఐలు: భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు రాకుండా ఉండాలంటే.. మీ నెలవారీ ఆదాయంలో చూసుకోండి.డౌన్ పేమెంట్: ఇల్లు కొనేటప్పుడే కనీసం 30% నుండి 40% వరకు మీ సొంత డబ్బు (కట్టేలా ప్లాన్ చేయండి. దీనివల్ల లోన్ భారం తగ్గుతుంది.ఎమర్జెన్సీ ఫండ్: కనీసం 6 నెలల జువీ×లకు సరిపడా డబ్బును ఎమర్జెన్సీ ఫండ్‌గా పక్కన పెట్టడం ఉత్తమం.ఇన్సూరెన్స్: హోమ్ లోన్‌తో పాటు తప్పనిసరిగా లోన్ ఇన్సూరెన్స్ లేదా టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకోండి. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు కుటుంబం వీధిన పడకుండా ఉంటుంది.అప్పు తీర్చలేకపోవడం నేరం కాదు, అది ఒక ఆర్థిక ఇబ్బంది మాత్రమే. బ్యాంకుల నోటీసులకు భయపడి పారిపోకుండా, వారితో సంప్రదింపులు జరపడమే సరైన పరిష్కారం.

# బంగారం ధరలు మళ్లీ డౌన్



భారతీయ సంస్కృతిలో బంగారం, వెండిలకు ఉన్న ప్రాముఖ్యత అపారం. నిరంతరం పెరుగుతూ సామాన్యులకు దూరమైన ఆభరణాల ధరలు, ఇటీవల భారీగా తగ్గాయి. బంగారం ధర రూ.1,100, వెండి ధర రూ.10,000 తగ్గడం కొనుగోలుదారులకు గొప్ప శుభవార్త. ప్రస్తుతం ఆభరణాలు కొనేందుకు లేదా పెట్టుబడి పెట్టేందుకు ఇది మంచి అవకాశంగా నిపుణులు భావిస్తున్నారు. భారతీయ సంస్కృతిలో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. వివాహాల సమయంలో అయితే బంగారానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అందువల్ల ప్రతి సంతోషకరమైన క్షణంలో ప్రతి ఒక్కరూ బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు. భారతీయ సంస్కృతిలో బంగారానికి ప్రత్యేక స్థానం ఉంది. వివాహాల సమయంలో అయితే బంగారానికి విపరీతమైన డిమాండ్ ఉంటుంది. అందువల్ల ప్రతి సంతోషకరమైన క్షణంలో ప్రతి ఒక్కరూ బంగారం, వెండి ఆభరణాలను కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు.కానీ గత కొన్ని రోజులుగా నిరంతరం పెరుగుతున్న బంగారం ధర అందరికీ అందుబాటులో లేకుండా పోయింది. అయితే తాజాగా బంగారం ధర తగ్గింది. బంగారం కొనాలనుకుంటున్న వారికి ఇది మంచి సమయంగా చెప్పొచ్చు.కానీ గత కొన్ని రోజులుగా నిరంతరం పెరుగుతున్న బంగారం ధర అందరికీ అందుబాటులో లేకుండా పోయింది. అయితే తాజాగా బంగారం ధర తగ్గింది. బంగారం కొనాలనుకుంటున్న వారికి ఇది కొనుగోలు చేస్తారు, అలాగే ధరిస్తారు.కానీ గత కొన్ని రోజులుగా మంచి సమయంగా చెప్పొచ్చు.గత సంవత్సరం నుండి బంగారం, వెండి ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గతంలో వేల రూపాయలు ఖరీదు చేసే బంగారం ఇప్పుడు లక్షల రూపాయలకు అమ్ముడవుతోంది. అయితే ఇప్పుడు బంగారం ధరలు ఎంత తగ్గాయో తెలుసుకుందాం.. నుండి బంగారం, వెండి ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నాయి. గతంలో వేల రూపాయలు ఖరీదు చేసే బంగారం ఇప్పుడు లక్షల రూపాయలకు అమ్ముడవుతోంది. అయితే ఇప్పుడు బంగారం ధరలు ఎంత తగ్గాయో తెలుసుకుందాం.ఞా.. వెండి ధర రూ.10,000 వరకు తగ్గింది. మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా తగ్గాయి. బంగారం ధర రూ. 1,100 తగ్గగా.. వెండి ధర రూ.10,000 వరకు తగ్గింది.ఈ తగ్గుదలతో బంగారం, వెండి ధరలు సామాన్యులకు కాస్త అందుబాటులోకి వచ్చినట్లు భావించాలి. బంగారం ధరలు జీఎస్టీతో సహా రూ.1 లక్ష 59 వేల 135కి చేరుకున్నాయి. వెండి ధరలు జీఎస్టీతో సహా రూ.2 లక్షల 52 వేల 350కి చేరుకున్నాయి.ఈ తగ్గుదలతో బంగారం, వెండి ధరలు సామాన్యులకు కాస్త అందుబాటులోకి వచ్చినట్లు భావించాలి. బంగారం ధరలు జీఎస్టీతో సహా రూ.1 లక్ష 59 వేల 135కి చేరుకున్నాయి. వెండి ధరలు జీఎస్టీతో సహా రూ.2 లక్షల 52 వేల 350కి చేరుకున్నాయి.



## సీక్రెట్‌గా పెళ్లి చేసుకున్న బిగ్‌బాస్ ఫేమ్ శోభా శెట్టి..

సీరియల్ నటి శోభా శెట్టి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. పేరుకు కన్నడ నటి అయినా ఈ ముద్దుగుమ్మకు తెలుగులోనూ మంచి గుర్తింపు ఉంది. అగ్నిసాక్షి సీరియల్ తో తెలుగు తెరకు పరిచయమైన ఈ బ్యూటీ కార్తీకదీపం సీరియల్ తో బుల్లితెర ఆడియన్స్ కు బాగా చేరువైంది. అందులో మోనిత పాత్రలో కరడుగట్టిన విలనిజాన్ని ప్రదర్శించింది. ఈ సీరియల్ ద్వారా వచ్చిన ఫేమ్ తో బిగ్ బాస్ తెలుగు సీజన్ 7 లో కంటెస్టెంట్ గా అడుగుపెట్టింది శోభ. విజేతా నిలకవపోయినా తన ఆట, మాట తీరుతో మరింత క్రేజ్ సంపాదించుకుంది. కన్నడ బిగ్ బాస్ 11లోనూ కంటెస్టెంట్ గా ఎంట్రీ ఇచ్చింది శోభ. అయితే అక్కడ ఎక్కువ కాలం ఉండలేక బయటకు వచ్చేసింది. బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత టీవీ షోలు, ప్రోగ్రాములు చేస్తూ బిజీ బిజీగా ఉంటోంది అందాల తార. ఇదిలా ఉంటే య కార్తీకదీపం సీరియల్ లో తనతో పాటు కలిసి నటించిన యశ్వంత్ రెడ్డితో శోభా శెట్టి ప్రేమలో ఉన్న సంగతి తెలిసిందే. తమ ప్రేమ విషయాన్ఇన బిగ్ బాస్ వేదికగా బయటపెట్టింది ముద్దుగుమ్మ. ఆ తర్వాత బిగ్ బాస్ నుంచి బయటకు వచ్చాక ఇద్దరు నిశ్చితార్థం కూడా చేసుకున్నారు. 2024 ఏప్రిల్ లో వీరి ఎంగేజ్మెంట్ గ్రాండ్ గా జరిగింది. ఆ తర్వాత 2025లో ఎంగేజ్మెంట్ యానివర్సరీ ని కూడా చాలా గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు. అయితే వీరి నిశ్చితార్థం జరిగి మూడేళ్లయినా పెళ్లి చేసుకోలేదు. దీంతో ఈ ప్రేమ పక్షుల పెళ్లి కబురు కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే ఇంతలోనే సడన్ గా పెళ్లి పీటలెక్కి అందరిని ఆశ్చర్యపరిచింది శోభా శెట్టి. తన ప్రియుడు యశ్వంత్ రెడ్డితో కలిసి ఏడడుగులు నడిచి అందరిని సర్ప్రైజ్ చేసింది.

## అతనితో మళ్లీ సినిమా చేయాలనీ ఉంది



టాలీవుడ్ లో వరుస సినిమాలతో దూసుకుపోతుంది ఈ అందాల ముద్దుగుమ్మ.. ఈ చిన్నది చేసిన సినిమాలన్నీ మంచి విజయాలను అందుకున్నాయి. తన నటనతో తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ అందాల తార. నటనలోనే కాదు గ్లామర్ పరంగానూ కుర్రాళ్లను కవ్వించింది. విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ దూసుకుపోతున్న ఈ కుర్రది. యంగ్ హీరోల సరసనే కాదు సీరియర్ హీరోలతోనూ జత కడుతుంది. తాజాగా ఈ బ్యూటీ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తనకు ఓ స్టార్ హీరో తెగ నచ్చేశాడని అతనితో మరోసారి కలిసి నటించాలని ఉందని చెప్పుకొచ్చింది. ఆ అమ్మడు చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇంతకూ ఆ అమ్మడు ఎవరో తెలుసా.?టాలీవుడ్ సక్సెస్ ఫుల్ హీరోయిన్ గా దూసుకుపోతున్న హీరోయిన్ ఎవరో కాదు.. ముద్దుగుమ్మ సంయక్తమీనన్. ఈ క్రేజీ బ్యూటీ ప్రస్తుతం ఇండస్ట్రీలో బిజీ హీరోయిన్ గా గడుపుతుంది. వరుసగా సినిమాల్లో ఛాన్స్ లు అందుకంటున్న ఈ చిన్నది సక్సెస్ లు కూడా వరుసగా అందుకుంటుంది. బీమ్లానాయక్ సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన ఈ కుర్రది.. వరుసగా సినిమాలు చేస్తుంది. చివరిగా నారి నారి నడుమ మురారి సినివతాజాగా ఓ ఇంటర్వ్యూలో సంయుక్త మాట్లాడుతూ.. ధనుష్ తో కలిసి నటించడం ఒక పాఠంలాంటిది. ఆయన సెట్ లో చాలా తక్కువ మాట్లాడతారు.. కానీ కెమెరా ముందు రాగానే సర్వసం ఇచ్చేస్తారు. డైరెక్టర్ యాక్షన్ అనగానే ఆయనకు ఓ పవర్ వచ్చేస్తుంది. ధనుష్ నుంచి చాలా నేర్చుకున్నా.. ధనుష్ సినిమా చేస్తున్నాడు అంటే అందులో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. ఆయనతో కలిసి మరోసారి నటించాలని ఉంది అంటూ చెప్పుకొచ్చింది సంయుక్త. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.నాతో హిట్ అందుకుంది. ఇక ఇప్పుడు స్వయంభు సినిమాతో ఆకట్టుకోవడానికి రెడీ అవుతుంది.ఇదిలా ఉంటే తనకు ఓ స్టార్ హీరో అంటే ఇష్టమని అతనితో కలిసి మరోసారి నటించాలని ఉంది అని తెలిపింది. అతను ఎవరో కాదు తమిళ్ స్టార్ హీరో ధనుష్. ధనుష్ తో కలిసి సార్ సినిమాలో నటించింది సంయుక్త ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా తమిళ్, తెలుగు భాషల్లో విడుదలై అలరించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో సంయుక్త మాట్లాడుతూ.. ధనుష్ తో కలిసి నటించడం ఒక పాఠంలాంటిది. ఆయన సెట్ లో చాలా తక్కువ మాట్లాడతారు.. కానీ కెమెరా ముందు రాగానే సర్వసం ఇచ్చేస్తారు. డైరెక్టర్ యాక్షన్ అనగానే ఆయనకు ఓ పవర్ వచ్చేస్తుంది. ధనుష్ నుంచి చాలా నేర్చుకున్నా.. ధనుష్ సినితాజాగా ఓ ఇంటర్వ్యూలో సంయుక్త మాట్లాడుతూ.. ధనుష్ తో రు.. కానీ కెమెరా ముందు రాగానే సర్వసం ఇచ్చేస్తారు. డైరెక్టర్ యాక్షన్ అనగానే ఆయనకు ఓ పవర్ వచ్చేస్తుంది. ధనుష్ నుంచి చాలా నేర్చుకున్నా.. ధనుషతాజాగా ఓ ఇంటర్వ్యూలో సంయుక్త మాట్లాడుతూ.. ధనుష్ తో కలిసి నటించడం ఒక పాఠంలాంటిది. ఆయన సెట్ లో చాలా తక్కువ మాట్లాడతారు.: అనగానే ఆయనకు ఓ పవర్ వచ్చేస్తుంది. ధనుష్ నుంచి చాలా నేర్చుకున్నా.. ధనుష్ సినిమా చేస్తున్నాడు అంటే అందులో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. ఆయనతో కలిసి మరోసారి నటించాలని ఉంది అంటూ చెప్పుకొచ్చింది సంయుక్త. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయ్. సినిమా చేస్తున్నాడు అంటే అందులో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. ఆయనతో కలిసి మరోసారి నటించాలని ఉంది అంటూ చెప్పుకొచ్చింది సంయుక్త. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.మా చేస్తున్నాడు అంటే అందులో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది. ఆయనతో కలిసి మరోసారి నటించాలని ఉంది అంటూ చెప్పుకొచ్చింది సంయుక్త. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## బైకర్' సినిమా రివ్యూ.. శర్వానంద్ మరో హిట్ కొట్టేసాడా..?

బైకర్నటీనటులు : శర్వానంద్, డా. రాజశేఖర్, మాళవిక నాయర్, బ్రహ్మాజీ, తదితరులు.సంగీతం : జిబ్రాన్సినిమాటోగ్రఫీ : జె. యువరాజ్ఎడిటింగ్ : అనిల్ పసలదర్శకుడు : అభిలాష్ రెడ్డినిర్మాతలు: వంశీ కృష్ణా రెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటికథ:విక్కీ అలియాస్ వికాస్ నారాయణ్ (శర్వానంద్)కి బైక్ రేసింగ్ అంటే ప్రాణం. మోటోక్రాస్ రేసింగ్‌లో ప్రపంచస్థాయిలో ఇండియన్స్‌కి గుర్తింపు తీసుకురావాలనేది అతని బలమైన లక్ష్యం. ఈ జర్నీలో అతనికి తన తండ్రి, కోచ్ అయిన బుల్లెట్ సునీల్ (రాజశేఖర్) తో కొన్ని ఎమోషనల్ కాన్ఫ్లిక్ట్స్ ఉంటాయి. తన లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో విక్కీకి ఎదురైన సవాళ్లు ఏంటి? అసలు విక్కీ రేసింగ్ ఎందుకు వదిలేశాడు? అనన్య (మాళవిక నాయర్)తో అతనికి ఉన్న సంబంధం ఏంటి? విక్కీ జీవితంలో ఆమె పాత్ర ఏమిటి? రేసింగ్ మానేశాక విక్కీ జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది? అనేది తెరపై చూడాల్సిన కథ.కథనం:తెలుగు ప్రేక్షకులకు స్పోర్ట్స్ డ్రామాలు కొత్త కాకపోయినా, 'మోటోక్రాస్' బ్యాక్ డ్రాప్ లో రావడం మాత్రం ఖచ్చితంగా కొత్తే. సరిగ్గా ఈ పాయింట్ పట్టుకున్నప్పుడే శర్వానంద్ సగం సక్సెస్ అయ్యాడు అని చెప్పొచ్చు. 'బైకర్' కచ్చితంగా మనం రెగ్యులర్‌గా చూసే కమర్షియల్ సినిమా కాదు.. ప్రేక్షకులకు ఓ కొత్త ఎక్స్పీరియన్స్ అయితే తప్పకుండా ఇస్తుంది. దర్శకుడు అభిలాష్ రెడ్డి ఫస్ట్ హాఫ్ అంతా స్టోరీని చాలా పక్కాగా సెటప్ చేసుకున్నాడు. డిటైలింగ్ కోసం కాస్త టైమ్ తీసుకోవడం వల్ల అక్కడక్కడా కాస్త స్లో నేరేషన్ అనిపిస్తుంది. కానీ, ఇంటర్వెల్ బ్యాంగ్ కి వచ్చేసరికి కథను పర్ఫెక్ట్ గా బ్లెండ్ చేసి క్యూరియాసిటీ పెంచాడు. ఇక కీలకమైన సెకండ్ హాఫ్ అంతా ఒక ఎమోషనల్ రోలర్ కోస్టర్ లా సాగుతుంది. నిజానికి ఇది చిన్న కథే అయినా, మోటోక్రాస్ బ్యాక్ డ్రాప్ అనేసరికి విపరీతమైన ఆసక్తి రేపుతుంది. ముఖ్యంగా రేసింగ్ సీన్స్, అవి చూస్తున్నప్పుడు వచ్చే జిబ్రాన్ సౌండ్ డిజైనింగ్ సినిమాకు స్పెషల్ అట్రాక్షన్. ఇక శర్వానంద్, మాళవిక నాయర్ మధ్య నడిచే ట్రాక్ ప్రేక్షకులకు కాస్త 'జెర్సీ' సినిమా వైబ్స్ ను గుర్తు చేస్తుంది. క్లైమాక్స్ ఎమోషన్స్ మాత్రం గుండెను హత్తుకునేలా బలంగా వర్కౌట్ అయ్యాయినటీనటులు:ఈ క్యారెక్టర్ కోసం శర్వానంద్ అక్షరాలా తన ప్రాణం పెట్టేసాడు. పర్ఫెక్ట్ రేసర్‌లా కనిపించడానికి అతను పడ్డ కష్టం స్క్రీన్ మీద కనిపిస్తుంది. ఇక ఈ సినిమాకు సంబంధించి మేజర్ హైలైట్ మాత్రం డా. రాజశేఖర్ పాత్ర. ఒక రకంగా ఆయనే ఈ సినిమాకు ప్రాణం పోశాడు. రాజశేఖర్ కెరీర్‌కు ఇది కచ్చితంగా సాలిడ్ సెకండ్ ఇన్నింగ్స్ అవుతుంది. మాళవిక నాయర్ పాత్ర కూడా బాగుంది. మిగిలిన పాత్రలన్నీ కథకు తగ్గట్లుగా ఉవర్క్ కూడా అద్భుతంగా ఉంది. ముఖ్యంగా రేసింగ్ సీన్స్ అదిరిపోయేలా డిజైన్ చేసారు. ఎడిటింగ్ ఫస్టాఫ్ కాస్త ఫోకస్ చేయాల్సిందిఓవరాల్‌గా బైకర్.. ఎంగేజింగ్ రేసింగ్ సినిమా.. ఎమోషనల్ రోలర్ కోస్టర్..!



## రెండు దశాబ్దాలుగా పైగా సినీ పరిశ్రమలో అగ్రతారగా

దక్షిణాది సినీ పరిశ్రమలో లేడీ సూపర్ స్టార్‌గా గుర్తింపు పొందిన నయనతార, గత రెండు దశాబ్దాలుగా అగ్రతారగా కొనసాగుతూ వస్తున్నారు. ఆమె ఇండస్ట్రీలోకి వచ్చి దాదాపు 20 సంవత్సరాలకు పైగా అవుతుంది. ఇప్పటికీ హీరోయిన్‌గా వరుస అవకాశాలను అందుకుంటూ కెరీర్ పరంగా ఎంతో బిజీగా ఉన్నారు. నయనతారతో పాటు సినీ రంగంలోకి అడుగుపెట్టిన ఎంతోమంది నటీమణులు ఇప్పటికే పెళ్లిళ్లు చేసుకొని లేదా అవకాశాలు తగ్గి ఇండస్ట్రీకి దూరమయ్యారు. అయితే నయనతార మాత్రం వివాహం చేసుకుని, ఇద్దరు పిల్లలకు తల్లి అయినప్పటికీ, ఇప్పటికీ ప్రధాన పాత్రలలో అవకాశాలు అందుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.నయనతార విజయానికి గల కారణాలను పరిశీలిస్తే, సినిమాల పట్ల ఆమెకున్న అపారమైన ఆసక్తి, ప్రేమ, మరియు ప్రతి పాత్రకు ఆమె చేసే న్యాయమే ముఖ్య కారణాలుగా చెప్పవచ్చు. నయనతార ఏ పాత్రలో అయినా నటించడానికి సంకోచించరు. తనకు కథ నచ్చితే, ఎలాంటి పాత్రలైనా చేయడానికి ఆమె సిద్ధంగా ఉంటారు. ముఖ్యంగా, ఆమె తరచుగా రా ఏజెంట్ లేదా ఏదో ఒక ప్రభుత్వ అధికారి పాత్రల్లో నటించడం గమనించదగ్గ విషయం. తన పాత్రకు నూటికి నూరు శాతం న్యాయం చేస్తూ, పాత్రకు అనుగుణంగా తనను తాను పూర్తిగా మార్చుకుని లీనమై నటిస్తారు. ఈ అంకితభావమే ఇతర హీరోయిన్లకు దక్కాల్సిన అవకాశాలను కూడా ఆమెకు తెచ్చిపెట్టిందని, ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా నిలబెట్టిందని విశ్లేషకులు చెబుతారు. ఇటీవలి కాలంలో నయనతార కెరీర్‌లో మరో మైలురాయిని అధిగమించారు.ఆమె బాలీవుడ్ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ప్రముఖ దర్శకుడు జట్లీ దర్శకత్వంలో, బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుక్ ఖాన్ హీరోగా నటించిన జవాన్ సినిమా ద్వారా నయనతార బాలీవుడ్‌కు పరిచయం అయ్యారు. ఈ చిత్రం సెప్టెంబర్ 7న విడుదలై అద్భుతమైన విజయాన్ని సాధించింది. మొదటి బాలీవుడ్ చిత్రంతోనే భారీ విజయాన్ని అందుకోవడంతో, నయనతారకు బాలీవుడ్ నుంచి కూడా మరిన్ని పాటు సహజీవనం చేసి ఆతర్వాత వివాహం చేసుకున్నారు. పెళ్లైన ఏడాది తర్వాత, ఈ దంపతులు సరోగసి ద్వారా కవల పిల్లలకు తల్లిదండ్రులుగా మారారు. ఇప్పటికీ ఆమెకు వరుస అవకాశాలు వస్తున్నాయి. ఏ పాత్ర అయినా చేయడానికి సిద్ధంగా ఉండటం, పాత్రకు అనుగుణంగా తనను తాను మలుచుకోవడమే నయనతార రెండు దశాబ్దాలుగా సినీ పరిశ్రమలో అగ్రతారగా నిలబడటానికి మూల కారణమని విశ్లేషకులు చెప్తున్నారు.

## రామాయణ / ఆదిపురుష్.



భారతీయ సినిమా ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న దృశ్యకావ్యం 'రామాయణ'. దంగల్ ఫేమ్ నితేష్ తివారీ దర్శకత్వంలో రణబీర్ కపూర్ రాముడిగా నటిస్తున్న ఈ సినిమా టీజర్ విడుదలైంది. అయితే, ఈ టీజర్ రాగానే అందరికీ గుర్తొచ్చిన పేరు 'ఆదిపురుష్'. ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఆ సినిమా విమర్శల పాలైన నేపథ్యంలో, ఇప్పుడు రణబీర్ రామాయణ మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. అంతేకాదు రెండు సినిమాలను పోల్చి చూస్తున్నారు నెటిజెన్స్. ముఖ్యంగా ఈ రెండు సినిమాల విషయంలో గ్రాఫిక్స్ మీద కంపారిజన్ ఎక్కువగా కనిపిస్తోంది. ఆదిపురుష్ సినిమాను దాదాపు 600 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించినట్టుగా ప్రచారం జరిగింది. కానీ ఆ సినిమా గ్రాఫిక్స్ విషయంలో మాత్రం చాలా విమర్శలు వినిపించాయి. ఈ విషయంలో ముందు నుంచి జాగ్రత్తలు తీసుకున్న రామాయణ టీమ్... అప్పటి విమర్శలు వచ్చాయి. హెయిర్ స్టైల్, గడ్డం, కాస్ట్యూమ్స్ ఇలా ఏ ఒక్కటి, భారతీయల మదిలో ఉన్న రాముడిలా లేకపోవటంతో ఆ సినిమాను ఆడియన్స్ యాక్సెప్ట్ చేయలేకపోయారు. అందుకే రణబీర్ లుక్‌ను మరింత జాగ్రత్తగా ప్లాన్ చేసింది రామాయణ టీమ్. గతంలో వచ్చిన రామ కథల్లో రాముడి ఎలా ఉలా ఉంది. మన గ్రంథాల్లో మర్యాద పురుషోత్తముడిని ఎలా వర్ణించారు అన్న విషయాలను పరిగణలోకి తీసుకొని అందరికీ యాక్సెప్ట్ చేసేలా రణబీర్ లుక్‌ను డిజైన్ చేశారు.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.